

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నాస్కాం టీంతో సీఎం భేటీ
- సాంకేతిక ప్రగతిపై సమగ్ర చర్చ

2

## రాష్ట్రాలు వేరైనా తెలుగువారొక్కటే
- సీఎం చంద్రబాబు నాయుడు

2




# కొల్లేరు పరిష్కారం

- పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే.. స్థానికులకు న్యాయం
- జిరాయితీ, డి-పట్టా భూములపై హక్కులు కాపాడే యత్నం
- ఉప్పుటేరు డ్రయిన్ అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు
- కొల్లేరులో సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్
- అధికార్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములవ్వాలన్న సీఎం



2




## ఐదు టవర్లు.. రూ.3,673 కోట్లు

- రాజధాని పాలనా భవనాల నిర్మాణానికి టెండర్లు ఖరారు
- రెండో దశలో 40వేల ఎకరాల ల్యాండ్ పూలింగుపై చర్చ
- ఇప్పటికే 36 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సంసిద్ధం
- ముఖ్యమంత్రి అధ్యక్షతన 48వ సీఆర్డీఏ సమావేశం నిర్ణయాలు
- వెల్లడించిన మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ




3

## వెన్నుపోటుకు, గొడ్డలి వేటుకు పేటెంట్ జగన్ రెడ్డిదే

- దొంగే, దొంగా దొంగా అన్నట్లు రేపు వెన్నుపోటు దినం జరుపుతావా
- ఎవరిది వెన్నుపోటో దమ్ముంటే చర్చకు సిద్ధమా?
- జగన్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సవాల్



10

## నేరస్థులకు కుల, మత రంగులద్ది రాజకీయం
- జగన్ తీరుపై హోంమంత్రి అనిత మండిపాటు



9

## గంజాయి బ్యాచ్, సంఘవిద్రోహులకు జగన్ పరామర్శ సిగ్గుచేటు
- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ధ్వజం

11



### జగన్‌కు మంత్రి లోకేష్
## ఓపెన్ ఛాలెంజ్!

- ఉర్సాకు భూములపై ఆరోపణలు రుజువు చేయాలి
- నిజమని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- చేయలేకపోతే రాష్ట్ర యువతకు జగన్ క్షమాపణ చెప్పాలి
- రూపాయికే ఎకరం చొప్పున ఇచ్చామని తప్పుడు ఆరోపణలు



- ఎకరం రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలు, రూ.50 లక్షల చొప్పున 56.36 ఎకరాలు ఇచ్చాం
- బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు
- ఆరోపణలు చేసి పారిపోవటం జగన్‌కు కొత్తేమీ కాదు
- దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలి

4

## ప్రజలకు సౌకర్యవంతంగా రేషన్ పంపిణీ

- తొలిరోజే రేషన్ డిపోల్లో సరుకులు తీసుకున్న 18.87 లక్షల కుటుంబాలు
- ప్రజల ఆకాంక్షల మేరకే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- చౌకధరల దుకాణాల్లో సరుకుల పంపిణీ ప్రారంభించిన మంత్రి నాదెండ్లకు అభినందనలు
- ఇది పురోగమన విధానమని మంత్రి లోకేష్ స్పష్టీకరణ



4

### మంగళగిరిలో త్వరలోనే
## రెండోదశ ఇళ్ల పట్టాల పంపిణీ!



- భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ
- పీఎం సూర్యఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి
- మంగళగిరిలో అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లోకేష్ సమీక్ష
- భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ

4

### ఎన్టీఆర్ ఆశయాల్ని బలోపేతం చేస్తున్నది
# చంద్రబాబే అనేది నిజం

- ఎన్టీఆర్ హైదరాబాద్‌ని సాంస్కృతిక రాజధాని చేస్తే.. చంద్రబాబు సాంకేతిక రాజధాని చేసింది నిజం.
- ఎన్టీఆర్ రూ.2లకే కిలో బియ్యం ఇస్తే.. చంద్రబాబు పీ-4 ద్వారా పేదరికం తొలగించే కృషి చేస్తోంది నిజం.
- ఎన్టీఆర్ పింఛన్ రూ.30లతో ప్రారంభిస్తే.. చంద్రబాబు రూ. 2,840లకు పెంచింది నిజం.
- ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్ ఇస్తే.. చంద్రబాబు 34 శాతం చేసింది నిజం.
- ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ 9 శాతం ఇస్తే.. చంద్రబాబు 33 శాతంకు పెంచింది నిజం.
- ఎన్టీఆర్ తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా లాంటివి ప్రారంభిస్తే.. చంద్రబాబు వాటికి భారీగా నిధులు ఇచ్చింది నిజం
- లోకేష్ పరిణతిని చూసి ఎన్టీఆర్ కన్న బిడ్డలు 'భళా లోకేష్' అంటున్నది నిజం.
- బాలయ్యబాబే లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తున్నది నిజం.
- ఎన్టీఆర్ ఏఐ ఆత్మ మహానాడు పలుకులు ముమ్మాటికి నిజాలే.
- ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన దుష్టశక్తిని ఆడిస్తున్నది జగన్ అనేది నిజం.
- మరణానికి ముందు ఎన్టీఆర్ చెప్పింది దుష్టశక్తి స్క్రిప్టే అనేది నిజం.
- ఖైదీ నెం.6093 అని గూగుల్‌లో కొడితే వచ్చేది జగన్ పేరే.
- గొడ్డలివేటు అని గూగుల్‌లో కొడితే వచ్చేది జగన్ ముఠా పేర్లే.
- గాజు కొంపలో కూర్చొని వర్ధెల్లి మురళి ఎదుటివారిపై రాళ్లు వేస్తే తిరిగి మాడు పగిలేది వేసినవాళ్లకే.
- అవినీతి సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి కుతంత్రం-21

5

చైతన్యరథం

# మానవీయ కోణంలో
# కొల్లేరు పరిష్కారం

- పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే.. స్థానికులకు న్యాయం
- జిరాయితీ, డి-పట్టా భూములపై హక్కులు కాపాడే యత్నం
- ఉప్పుటేరు డ్రయిన్ అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు
- కొల్లేరులో సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్
- అధికార్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములవ్వాలన్న సీఎం




అమరావతి (చైతన్య రథం): పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలున్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలాకాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష నిర్వహించారు.

### కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి.... నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు ఆక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

### జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈనెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, మూడేళ్లలో ఫలితాలు చూపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.




# నాస్కాం టీంతో సీఎం భేటీ

## - సాంకేతిక ప్రగతిపై సమగ్ర చర్చ

అమరావతి (చైతన్య రథం): సాంకేతిక రంగంలో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలపేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిభ, మౌలిక సదుపాయాలపై నాస్కాం బృందంతో చర్చించినట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ 'ప్రపంచ టెక్ హబ్‌గా ఏపీని నిలబెట్టేందుకు అనుసరించాల్సిన వ్యూహాత్మక దృష్టిపై చర్చించేందుకు ఈఆర్ అండ్ డి అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్, ఈఆర్ అండ్ డి అధిపతి శివప్రసాద్ పొలిమెట్లతో కూడిన నాస్కామ్ ప్రతినిధి బృందం కలిశారు. భారతదేశ అభివృద్ధి చెందుతున్న టెక్ రంగానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించే స్థాయి, ప్రత్యేక ప్రయోజనాలపై చర్చించారు. ముఖ్యంగా కృత్రిమ మేథ, క్వాంటం, ప్రతిభ అంతరాలను తగ్గించడానికి 100కె టెక్ అప్రెంటిస్ ప్రోగ్రామ్, గ్రీన్ డేటా, మౌలిక సదుపాయాల కోసం కోస్టల్ క్లౌడ్, సైబర్ కారిడార్‌లాంటి అంశాలపై చర్చించాము' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# రాష్ట్రాలు వేరైనా తెలుగువారొక్కటే

## సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాలుగా రెండైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటేనని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 11వ రాష్ట్రావతరణ దినోత్సవం జరుపుకున్న తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. 'తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. 11వ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకున్న తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, అభివృద్ధి పథంలో సాగాలని కోరుకుంటున్నా, రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీపడుతూ వికసిత్ భారత్-2047నాటికి అగ్రస్థానానికి చేరుకోవాలని, తెలుగుజాతి తిరుగులేని శక్తిగా నిలవాలని.. ఇందులో ప్రతి తెలుగు పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిస్తున్నాను' అని పేర్కొన్నారు.

# ఐదు టవర్లు.. రూ.3,673 కోట్లు


సీఆర్డీఏపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నిర్వహించిన సమీక్షకు హాజరైన మంత్రులు నారాయణ, కేశవ్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులు.

- రాజధాని పాలనా భవనాల నిర్మాణానికి టెండర్లు ఖరారు
- రెండో దశలో 40వేల ఎకరాల ల్యాండ్ పూలింగుపై చర్చ
- ఇప్పటికే 36 వేల ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సంసిద్ధం
- ముఖ్యమంత్రి అధ్యక్షతన 48వ సీఆర్డీఏ సమావేశం నిర్ణయాలు
- వెల్లడించిన మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ




అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్-1 టెండర్లను ఖరారు చేస్తూ సీఆర్డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. రూ.882 కోట్లతో నిర్మించే జీఏడీ టవర్ నిర్మాణాన్ని ఎన్సీసీ, రూ.1,487 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్-1, 2 నిర్మాణాన్ని షాపూర్జీ అండ్ పల్లంజీ, రూ.1,304 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్-3, 4 నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీలు దక్కించుకున్నాయని, త్వరలో నిర్మాణ పనులను ఆయా కంపెనీలు ప్రారంభిస్తాయని తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సీఆర్డీఏ సమావేశం జరిగిందని, సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించామన్నారు. ప్రజాపాలనను సులువు చేసేందుకు వీలుగా.. పరిపాలన అంతా ఒకేచోట జరిగేలా ఐదు టవర్ల నిర్మాణ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు చెప్పారు. 2014-19 మధ్యకాలంలో రూపొందించిన డిజైన్ల ప్రకారమే టవర్ల నిర్మాణాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## రెండో దశలో 40 వేల ఎకరాల ల్యాండ్ పూలింగుకు చర్యలు

హైదరాబాద్‌లో నిర్మించిన షంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అమరావతిలో ఐదు వేల ఎకరాల్లో అంతర్జాతీయ ఎయిపోర్టును, 2,500 ఎకరాల్లో స్మార్టు ఇండస్ట్రీస్, మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా సిటీని నిర్మించేందుకు దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇందుకు కావాలసిన భూమిని రైతుల నుంచి భూసేకరణ చేయాలా? లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేవకరించాలా? అనే నిర్ణయాన్ని ఇప్పటి వరకూ తీసుకోవడం జరగలేదన్నారు. ఇందుకై గ్రామ సభలు నిర్వహిస్తూ రైతుల అభిప్రాయాన్ని సేవకరించడం జరుగుతుందన్నారు.గ్రామసభలో రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గుచూపుతున్నారని, ఇప్పటికే దాదాపు 36 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు పలువురు రైతులు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి కావలసిన 10 వేల ఎకరాలకుగాను రైతుల నుండి దాదాపు 40 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాల్సి ఉందని మంత్రి తెలిపారు.

ఇప్పటికే అమల్లోవున్న ల్యాండ్ పూలింగ్ చట్టం లోని నియమ నిబంధనల మేరకు 217చ.కి.మి.కే అనుమతి ఉందని, ఈ పరిధిని మరింత పెంచేందుకు నేడు జరిగిన అథారిటీ సమావేశంలో ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎడ్యుకేషన్ మరియు హెల్త్ ఇనిస్టిట్యూట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల మిన హాయింపుపైనా సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న మూడేళ్లలో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తిచేయడం జరుగుతుందని, రెండో దశ ల్యాండ్ పూలింగ్‌ను కూడా పూర్తిచేసి అభివృద్ధి పర్చడం జరుగుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.

# విపత్తు నిర్వహణకు స్పేస్ టెక్నాలజీ సాయం



- సీఎం చంద్రబాబు సమక్షంలో ఇస్రో-ఆర్టీజీఎస్ ఒప్పందం
- రాష్ట్రంలో ప్రజల భద్రతకు మరింత దోహదం

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగువేసింది. ఇందులో భాగంగా సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఇస్రో-ఆర్టీజీఎస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఐదేళ్లపాటు సాగే ఈ ఒప్పందం ద్వారా శాటిలైట్ చిత్రాలు, శాస్త్రీయ సమాచారంతో 'అవేర్' ప్లాట్‌ఫామ్‌ను మరింతగా అభివృద్ధి చేయనున్నారు. ఇది వ్యవసాయం, వాతావరణం, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర విభాగాల్లో 42కి పైగా అప్లికేషన్లలో పనిచేయనుంది. ఆధునిక సాంకేతికతలను సమన్వయం చేసి... విపత్తుల నిర్వహణలో మెరుగైన ఫలితాలు అందించి ప్రజల భద్రతకు దోహద పడుతుంది. అవేర్ ప్లాట్‌ఫామ్ శాటిలైట్‌లు, డ్రోన్లు, సెన్సార్లు, మొబైల్ ఫోన్ల ఫీడ్, సీసీటీవీ వంటి వనరులనుంచి డేటాను సమగ్రంగా సేకరించి ప్రజలకు ఎస్ఎంఎస్, వాట్సాప్ రూపంలో తక్షణ హెచ్చరికలు, సూచనలు చేస్తుంది. ఈ ఒప్పంద ద్వారా ముఖ్యంగా విపత్తు నిర్వహణలో ప్రజలకు అత్యంత ఖచ్చితమైన సమాచారం త్వరితగతిన చేరవేసే అవకాశం లభిస్తుంది. ఇస్రో డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ మధ్య జరిగిన కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## గుకేష్‌కు అభినందనలు: సీఎం



అమరావతి (చైతన్య రథం): నార్వే చెస్ -2025లో ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సన్‌పై చారిత్రాత్మక విజయం సాధించిన డి గుకేష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. 'ఈ అద్భుతమైన విజయం అతని అసాధారణ ప్రతిభ, పట్టుదలకు నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు ప్రోత్సహిస్తూ.. ప్రపంచగుర్తింపు సాధించే దిశగా వారిని ప్రోత్సహిస్తున్నాం. భారతీయ చెస్‌లో ఇంత గొప్పతనాన్ని చూడటం స్ఫూర్తిదాయకం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## గుకేష్ విజయం గర్వకారణం

**- మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): నార్వే చెస్ 2025లో ప్రపంచ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌పై చారిత్రాత్మక విజయం సాధించిన తెలుగు తేజం డీ గుఖేష్‌కు విద&,ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయం గుఖేష్ ప్రతిభ, అతడి మానసిన పరిపక్వతను తెలియజేస్తోందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రశాంతతను కోల్పోకుండా ఆడారని, భారతీయ చెస్‌లో ఇంతటి ప్రతిభను చూడటం నిజంగా స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఇది మనందరికీ గర్వకారణం అని మంత్రి లోకేష్ అభినందించారు.



### మంగళగిరిలో త్వరలోనే

# రెండో దశ ఇళ్ల పట్టాల పంపిణీ!

- భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ
- పీఎం సూర్యఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టండి
- మంగళగిరిలో అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి లోకేష్ సమీక్ష
- భూగర్భ డ్రైనేజీ, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టులకు నిధుల సమీకరణపై చర్చ



ఉండవల్లి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో త్వరితగతిన రెండోదశ ఇళ్ల పట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఏడాది కాలంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ సోమవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి మొదటి విడతగా సుమారు 3వేల మందికి శాశ్వత పట్టాలు అందజేశామన్నారు. రెండో విడతలో 2,500 ఇళ్లపట్టాల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలి.. రైల్వే, కాలువ, అటవీ, దేవాదాయ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను తర్వితగతిన పరిష్కరించాలని ఆదేశించా రు. మంగళగిరిలో యూ1, ఐ2 జోన్లు, భవన నిర్మాణ అనుమతులు సీఆర్డీయే నుంచి ఎంటీఎంసీకి బదిలీ చేసే అంశంపైనా సమావేశంలో చర్చించారు.

**నిధుల సమీకరణపై చర్చ**

మంగళగిరి నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, స్ట్రోమ్ వాటర్ డ్రైన్స్, తాగునీరు, అండర్ గ్రౌండ్ గ్యాస్, పవర్ ప్రాజెక్టులపైనా సమావేశంలో చర్చించారు. ఆగస్ట్ నాటికి ఆయా ప్రాజెక్టుల డీపీఆర్‌లను పూర్తిచేసి అన్ని పనులు ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిధుల సమీకరణపై అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలపై చర్చించారు. డిజైన్స్ ను పకడ్బందీగా తయారుచేయాలని మంత్రి ఆదేశించారు.

**పీఎం సూర్యఘర్ పథకం అమలుకు అవసరమైన చర్య**

మంగళగిరి నియోజకవర్గంలో పీఎం సూర్యఘర్ పథకం అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఈ పథకం కింద 37వేల దరఖాస్తులు వచ్చాయని అధికారులు వివరించారు. లబ్ధిదారులకు అవసరమైన రుణ సదుపాయం కోసం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

**నవంబర్‌లో మంగళగిరి-తెనాలి-నారాకోడూరు రహదారి నిర్మాణ పనులు ప్రారంభం**

నిత్యం రద్దీగా ఉండే మంగళగిరి–తెనాలి–నారాకోడూరు మధ్య రోడ్డు నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. జులై 15 నాటికి డీపీఆర్ సిద్ధం అవుతుందని, ఈ ఏడాది నవంబర్‌లో పనులు ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా మంత్రికి అధికారులు వివరించారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి అధికారులు రూపొందించిన వివిధ ప్రణాళికలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు.గుంటూరు–బాపట్ల రహదారి నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు.

చినకాకాని ఐటీ పార్క్,మోడల్ స్కూల్‌గా నిడమర్రు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి, మంగళగిరిలో వీవర్స్ శాల, పార్క్‌ల అభివృద్ధి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అంశాలతో పాటు పెనుమాక, మంగళగిరి, దుగ్గిరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల నిర్మాణం, నియోజకవర్గ వ్యాప్తంగా కమ్యూనిటీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణంపైనా సమావేశంలో చర్చించారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, గుంటూరు ఇంఛార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాష, ఏడీసీఎల్ సీఈ ప్రభాకర్, మంగళగిరి సీపీడీసీఎల్ ఏడీఈఈ సురేష్ బాబు, ఆర్ అండ్ బీ సీఈ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఈ ఎమ్.రాజేంద్ర ప్రసాద్, అధికారులు జేవీఆర్ రెడ్డి, భావన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు మంత్రి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్!

- ఉర్సాకు భూములపై ఆరోపణలు రుజువు చేయాలి
- నిజమని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- చేయలేకపోతే రాష్ట్ర యువతకు జగన్ క్షమాపణ చెప్పాలి
- రూపాయికే ఎకరం చొప్పున ఇచ్చామని తప్పుడు ఆరోపణలు
- ఎకరం రూ.కోటి చొప్పున 3.5 ఎకరాలు, రూ.50 లక్షల చొప్పున 56.36 ఎకరాలు ఇచ్చాం
- బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు
- ఆరోపణలు చేసి పారిపోవటం జగన్‌కు కొత్తేమీ కాదు
- దమ్ముంటే ఈ సవాల్‌ను స్వీకరించాలి



అమరావతి (చైతన్యరథం): వైఎస్ జగన్ రెడ్డికి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ బహిరంగ ఛాలెంజ్ విసిరారు. ఉర్సా కంపెనీకి విశాఖలో రూపాయికే ఎకరం చొప్పున స్థలం కేటాయించారని జగన్ రెడ్డి చేసిన ఆరోపణలను మంత్రి లోకేష్ నిర్ద్వందంగా ఖండించారు. జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో రూపాయికే ఎకరం చొప్పున భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డీ? మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుందని మంత్రి లోకేష్ వ్యంగ్యబాణాలు సంధించారు.

### ప్రజలకు సౌకర్యవంతంగా

# రేషన్ సరుకుల పంపిణీ

- తొలిరోజే రేషన్ డిపోల్లో సరుకులు తీసుకున్న 18.87 లక్షల కుటుంబాలు
- ప్రజల ఆకాంక్షల మేరకే కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది
- చౌకధరల దుకాణాల్లో సరుకుల పంపిణీ ప్రారంభించిన మంత్రి నాదెండ్లకు అభినందనలు
- ఇది పురోగమన విధానమని మంత్రి లోకేష్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు కోరుకున్న విధంగా చౌకధరల దుకాణాల ద్వారా పండుగ వాతావరణంలో రేషన్ పంపిణీ విధానానికి శ్రీకారం చుట్టిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఇది పురోగమన విధానం. పేదలకు సక్రమంగా నిత్యావసరాలు అందేలా చూడాలనే కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. గత ప్రభుత్వంలో తొలిరోజు సగటున 11 లక్షల మంది రేషన్ తీసుకోగా.. ఆదివారం ఒక్క రోజే రాష్ట్రవ్యాప్తంగా 18.87 లక్షల కుటుంబాలు రేషన్ అందుకున్నాయి. ఎప్పుడు వస్తుందో తెలియని రేషన్ వాహనాల కంటే షాపుల వద్దకు వెళ్లడమే ప్రజలు సౌకర్యంగా భావిస్తున్నారనేందుకు ఇది నిదర్శనం. ఇక పనులు మానుకుని రేషన్ వాహనాల కోసం పడిగాపులు కాయాల్సిన పనిలేదు. 15 రోజుల వరకు షాపుల్లో రేషన్ పొందవచ్చు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే అందించనున్నారు. భవిష్యత్ లోనూ ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది.



## ఎన్టీఆర్ ఆశయాల్ని బలోపేతం చేస్తున్నది

# చంద్రబాబే అనేది నిజం

- ఎన్టీఆర్ హైదరాబాద్‌ని సాంస్కృతిక రాజధాని చేస్తే.. చంద్రబాబు సాంకేతిక రాజధాని చేసింది నిజం.
- ఎన్టీఆర్ రూ.2లకే కిలో బియ్యం ఇస్తే.. చంద్రబాబు పీ-4 ద్వారా పేదరికం తొలగించే కృషి చేస్తోంది నిజం.
- ఎన్టీఆర్ పింఛన్ రూ.30లతో ప్రారంభిస్తే.. చంద్రబాబు రూ. 2,840లకు పెంచింది నిజం.
- ఎన్టీఆర్ బీసీలకు 20 శాతం రిజర్వేషన్ ఇస్తే.. చంద్రబాబు 34 శాతం చేసింది నిజం.
- ఎన్టీఆర్ స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ 9 శాతం ఇస్తే.. చంద్రబాబు 33 శాతంకు పెంచింది నిజం.
- ఎన్టీఆర్ తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా లాంటివి ప్రారంభిస్తే.. చంద్రబాబు వాటికి భారీగా నిధులు ఇచ్చింది నిజం
- లోకేష్ పరిణతిని చూసి ఎన్టీఆర్ కన్న బిడ్డలు 'భళా లోకేష్' అంటున్నది నిజం.
- బాలయ్యబాబే లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తున్నది నిజం.
- ఎన్టీఆర్ ఏఐ ఆత్మ మహానాడు పలుకులు ముమ్మాటికి నిజాలే.
- ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన దుష్టశక్తిని ఆడిస్తున్నది జగన్ అనేది నిజం.
- మరణానికి ముందు ఎన్టీఆర్ చెప్పింది దుష్టశక్తి స్రిష్టి అనేది నిజం.
- ఖైదీ నెం.6093 అని గూగుల్‌లో కొడితే వచ్చేది జగన్ పేరే.
- గొడ్డలివేటు అని గూగుల్‌లో కొడితే వచ్చేది జగన్ ముఠా పేర్లే.
- గాజు కొంపలో కూర్చొని వర్ధెల్లి మురళి ఎదుటివారిపై రాళ్లు వేస్తే తిరిగి మాడు పగిలేది వేసినవాళ్లకే.

## అవినీతి సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి కుతంత్రం-21



01.06.2025 వ తేదీన వర్ధెల్లి మురళి కడప మహానాడుపై అసూయ, విద్వేషాలతో చంద్రబాబు, లోకేష్‌లపై విషం చిమ్ముతూ మరో భారీ వ్యాసం రాశారు. గాజుకొంపలో కూర్చొని వర్ధెల్లి మురళి దారినపోయే టీడీపీపై రాళ్లు విసిరితే తిరిగి మాడు పగిలేది వైసీపీకే అన్న సత్యాన్ని ఎప్పటికి తెలుసుకుంటారో చూడాలి.

### మహానాడులో ఎన్టీఆర్.. ఏఐ ఆత్మ పలుకులన్నీ నిజాలే

ఎన్టీఆర్ హైదరాబాద్‌ను సాంస్కృతిక రాజధానిని చేశారు. హుసేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్‌పై తెలుగు మహాత్ముల విగ్రహాలు స్థాపించారు. చెన్నై నుండి సినిమా పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించారు. ఇలా ఎన్నో చేశారు. అలాగే చంద్రబాబు హైటెక్ సిటీ నిర్మాణం ద్వారా సైబరాబాద్ నగరాన్ని సృష్టించారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలోని 30 లక్షల మందికి సైబరాబాద్ ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. నేడు ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే దానికి పునాది వేసింది చంద్రబాబే. హైదరాబాద్‌ను సాంకేతిక రాజధాని చేసింది చంద్రబాబే అని అందరూ అంగీకరిస్తారు. కానీ ఉలిపికట్టెలాంటి జగన్ ముఠా రాతగాళ్లు మాత్రం విషం కక్కుతారు.

### ఎన్టీఆర్ కన్న బిడ్డలందరూ భళా లోకేష్ అంటున్నది నిజం

అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ లోకేష్ చేసిన యువగళం పాదయాత్రకు ఎన్టీఆర్ కన్నబిడ్డలందరూ అండగా నిలిచారు. బాలయ్య బాబు మనస్ఫూర్తిగా లోకేష్ నాయకత్వాన్ని బలపరుస్తున్నారు. తాత, తండ్రి ముఖ్యమంత్రులైనా, తిరుగులేని మెజార్టీతో ప్రభుత్వం ఉన్నా లోకేష్ ఎంతో నమ్రతతో పెద్దల్ని, ప్రజల్ని గౌరవిస్తున్నారు. నాడు పంచాయతీ మంత్రిగా, నేడు విద్యా, ఐటీ మంత్రిగా గొప్ప ఫలితాలు సాధించారు. కార్యకర్తల సంక్షేమంలో, సాంకేతిక విజ్ఞానం అమలులో ఆయనకు ఆయనే సాటి. టీడీపీకి అనుకూలంగాని మంగళగిరిలో ప్రజల ఆదరణ పొంది 90 వేలకు పైగా ఓట్లు సాధించడం ఆయన నాయకత్వ దక్షతకు గీటురాయిగా ఉంది. నేడు ఎన్టీఆర్ ఉండివుంటే నిజంగా 'భళా మనవడా' అని వుండేవారు.

### ఎన్టీఆర్ ఆశయాల్ని.. పథకాల్ని మరింత బలోపేతం చేసింది చంద్రబాబే.

- ఎన్టీఆర్ తెలుగువారికి ఆత్మగౌరవం పెంచితే.. చంద్రబాబు ఆత్మవిశ్వాసం పెంచారు.
- ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వగా.. చంద్రబాబు 33 శాతానికి పెంచారు. డ్వాక్రా వ్యవస్థ ద్వారా కోటి మంది మహిళలకు సాధికారత పెంచారు.
- ఎన్టీఆర్ బీసీలకు 20శాతం రిజర్లేషన్లు కల్పించగా.. చంద్రబాబు 34శాతానికి పెంచారు.
- ఎన్టీఆర్ ఎస్సీ రిజర్వేషన్లు 14 శాతం నుండి 15 శాతానికి, ఎస్టీ రిజర్వేషన్లు 4 శాతం నుండి 6 శాతానికి పెంచారు.
- చంద్రబాబు జస్టిస్ పున్నయ్య కమిషన్ నియమించి ఆ కమిషన్ సిఫార్సు చేసిన 42 అంశాల అమలుకు 18 జీవోలు ఇచ్చారు.
- ఎన్టీఆర్ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులకు.. చంద్రబాబు భారీగా నిధులు కేటాయించారు.
- ఎన్టీఆర్ రూ.50లకే వ్యవసాయ విద్యుత్ ఇచ్చారు.
- చంద్రబాబు 15 వేల మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు నిర్మించి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరాకు పునాది వేశారు.
- తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ చంద్రబాబు, లోకేష్‌లు ఎన్టీఆర్ ఆశయాల్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు.
- టీడీపీ దుష్టశక్తి బారిన పడివుంటే ఈపాటికే పార్టీ మునిగిపోయివుండేది.

### విద్యా ప్రమాణాల్ని దిగజార్చింది జగనే

- 2014-19 మధ్య విద్యా ప్రమాణాల్లో దేశంలో ఏపీ 3వ స్థానంలో ఉంది. 2019-24 మధ్య అది 19వ స్థానానికి దిగజారి పోవడానికి కారణం జగన్ పాలన కాదా?
- ఐదేళ్లలో జగన్ ఒక్క డిఎస్సీ కూడా జరపలేదు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టలేదు. విద్యాశాఖ మంత్రి లోకేష్ తొలి ఏడాదే 16.347 ఉపాధ్యాయ నియామకాలకు నోటిఫికేషన్ ఇచ్చారు. చంద్రబాబు పాలనలో 1.96 లక్షల ఉపాధ్యాయ నియామకాలు చేశారు.
- జగన్ పాలనలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లు వదలి వెళ్లిపోయారు. ఉపాధ్యాయులకు సరిగా జీతాలు ఇవ్వలేదు. చిక్కీలకు రూ.5,500 కోట్ల బకాయి పెట్టారు. యూనివర్శిటీలను వైకాపా కార్యాలయాలుగా మార్చారు.
- పాఠశాలలకు వైసీపీ పార్టీ రంగులు వేయడానికి, తీయడానికి రూ.3 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. కూటమి పాలనలో రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌లో వ్యత్యాసం 16.8 శాతం మాత్రమే. జగన్ పాలనలో 2023లో వ్యత్యాసం 18 శాతంగాను, 2022లో వ్యత్యాసం 20 శాతంగా ఉంది. పదవ తరగతి, ఇంటర్ పరీక్షా ఫలితాలు జగన్ పాలనకన్నా లోకేష్ ఆధ్వర్యంలో ఎక్కువ శాతం వచ్చాయి

### 85 శాతం మేనిఫెస్టో హామీలు ఎగ్గొట్టింది జగనే

- మద్యనిషేధంపై మాట తప్పి మడమ తిప్పారు జగన్. కమీషన్ల కోసం విషపూరిత మద్యం పోసి 30 వేలమంది ప్రాణాలు పోగొట్టారు. 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశారు. మెగా డిఎస్సీ, జాబ్ క్యాలండర్‌పై మాట తప్పి మడమ తిప్పారు. సీపీఎస్ రద్దుపై మాట తప్పి మడమ తిప్పారు. రైతు భరోసా రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి దాన్ని రూ. 7,500 లకే కోత కోశారు. ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి ఇస్తానని హామీ ఇచ్చి ఒక్కరికే తగ్గించారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి దానికి విరుద్ధంగా తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి మొత్తం 1.29 లక్షల కోట్ల భారం మోపారు. ఇలా 85 శాతం హామీలు ఎగ్గొట్టారు.
- జగన్ తొలి ఏడాది పింఛన్లు రూ.250 పెంచగా.. చంద్రబాబు ఒకే దఫా రూ.1,000 పెంచారు. జగన్ గ్యాస్ రేట్లు రెట్టింపు చేయగా... చంద్రబాబు 93 లక్షల మందికి ఉచిత గ్యాస్ ఇచ్చారు. జగన్ ధాన్యం బకాయిలు మూడు నెలలకు చెల్లించగా.. చంద్రబాబు 24 గంటల్లోనే చెల్లిస్తున్నారు. అమ్మఒడి ఒక్కొక్కరికి రూ. 13 వేలు ఇవ్వగా.. తల్లికి వందనం ఇద్దరికి రూ. 30 వేలు ఇస్తున్నారు. రైతు భరోసాకు జగన్ రాష్ట్ర నిధులు రూ.7,500 ఇవ్వగా.. చంద్రబాబు రూ.14వేలు ఇస్తున్నారు. ఆగస్టు 15 నుండి ఉచిత బస్ ప్రయాణం అమలు చేయబోతున్నారు. 20వేల కిలోమీటర్లకు పైగా రోడ్లు వేశారు.
- 3 లక్షల ఇళ్లు త్వరలో ఇవ్వబోతున్నారు. 9 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించారు. వీటిద్వారా 6 లక్షల ఉద్యోగాలకు అవకాశాలు వచ్చాయి. అన్న క్యాంటీన్ల ద్వారా లక్షలాది మంది ఆకలి తీరుస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధికి ఇస్తున్నారు. కేంద్రం పంపిన స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించకుండా పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ఇచ్చారు. ఇలా తొలి ఏడాదే 700లకు పైగా చంద్రబాబు ప్రభుత్వం మంచి పనులు చేసింది. తొలి ఏడాదే ఇన్ని హామీలు అమలుపరచిన ప్రభుత్వం మరొకటి లేదు. జగన్ ముఠా కుంభకోణాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి ధర్నాల డ్రామాలు ఆడుతున్నారు.

- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



చైతన్యరథం



పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన హరీష్ కుమార్ గుప్తా సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఉండవల్లి నివాసంలో తనను కలిసిన డీజీపీకి సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏపీఐడబ్ల్యూఏ పనితీరుపై
# మంత్రి జనార్ధన్ రెడ్డి సమీక్ష

అమరావతి (చైతన్యరథం): తాడేపల్లిలోని ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ (ఏపీఐడబ్ల్యూఏ) కార్యాలయానికి సోమవారం విచ్చేసిన రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, రోడ్లు, భవనాలు శాఖల మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి సంస్థ చైర్మన్ జెడ్. శివప్రసాద్, సంస్థ సీఈ రాఘవరావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా ఏపీఐడబ్ల్యూఏ పనితీరు, విధి విధానాలపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఏపీఐడబ్ల్యూఏ ప్రారంభించి 2 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సంస్థ చైర్మన్‌తో కలిసి కేక్ కట్ చేసి సిబ్బందికి శుభా కాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో జల మార్గాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, తదితరులు పాల్గొన్నారు.

# సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రంగా మసులా బీచ్ ఫెస్ట్

- గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మారుద్దాం
- క్రీడలు, వినోదంతో కన్నుల పండువగా ఉత్సవం
- రాష్ట్ర ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలి
- పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం (చైతన్యరథం): ఇది మన ఊరు.. మన పండుగ నినాదంతో మసులా బీచ్ ఫెస్ట్ 2025ని రాష్ట్ర ప్రజలంతా విజయవంతం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని విస్తరించడం లక్ష్యంగా మచిలీపట్నంలోని మంగినపూడి బీచ్ వద్ద మసులా బీచ్ ఫెస్ట్ -2025 నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్పీ గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం బీచ్ ఫెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి రవీంద్ర ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. ఈ నెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాన్ని ప్రజలంతా దిగ్విజయం చేయాలి. సౌత్ ఇండియాలోనే అతిపెద్ద ఈవెంట్‌గా నిర్వహిస్తున్నాం. ఎమ్యూజ్‌మెంట్, ఎంటర్‌టైన్‌మెంట్, అడ్వెంచర్ స్పోర్ట్స్‌చ బీచ్ కబడ్డీ, సీ కయాకింగ్ నిర్వహిస్తున్నాం. ఏపీలో తొలిసారిగా సీ కయాకింగ్ నిర్వహిస్తున్నాం. బీచ్ వాలీబాల్ ఏర్పాటు చేశాం. 2 వేల మంది జాతీయ స్థాయి క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొననున్నారు. హెలీ రైడ్, పారా గ్లైడింగ్, స్పీడ్ బోట్, జెట్ సీ, బంగీ లాంటి క్రీడలను కూడా ఏర్పాటు చేశాం. 5వ తేదీ ఉదయం 9 గంటలకు క్రీడాకారుల ఆధ్వర్యంలో గేట్ వే ఆఫ్ అమరావతిని ఆవిష్కరిస్తాం.

వంద అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటాం. 6వ తేదీ సాయంత్రం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, తెలుగు సినీ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. తెలుగు రుచులు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసే లక్ష్యంతో సుమారు 100కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఏడు జోన్లలో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నాం. మసులా బీచ్ ఫెస్ట్ 2025ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అధికారులు ముందుకు వెళ్తున్నారు. ప్రతి కార్యక్రమాన్ని కూడా లైవ్ టెలికాస్ట్ చేస్తున్నాం. సముద్ర స్నానాలకు వెళ్లే వారికి మెరైన్ అధికారులు సహకారం అందిస్తున్నారు. పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించొచ్చు. రాష్ట్ర ప్రజలంతా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలి. పర్యాటక కార్యక్రమంగా మాత్రమే కాకుండా.. సరికొత్త ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా బీచ్ ఫెస్టివల్ మార్చబోతున్నాంమని మంత్రి రవీంద్ర వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో
# ఐదుగురి మృతి

**- మంత్రి లోకేష్ విచారం**

అమరావతి (చైతన్యరథం): తూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజమహేంద్రవరం కవలగొయ్యికి చెందిన ఐదుగురు వ్యక్తులు దుర్మరణం పాలవడం తనను తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు కారులో వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకోవడం బాధాకరం అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నానన్నారు.. మృతుల కుటుంబసభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జీజీహెచ్‌లకు రూ.50 కోట్ల వ్యయంతో
# అదనపు డయాగ్నోస్టిక్ యంత్రాలు

**- 6 సిటి స్కాన్లు, 3 క్యాథ్‌ల్యాబ్‌ల ఏర్పాటుకు మంత్రి అనుమతి**

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో(జీజీహెచ్‌లు) రోగ నిర్ధారణ పరీక్షల సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా 9 ప్రభుత్వ సర్వజనాసుపత్రుల్లో సీటీ స్కాన్లు, క్యాథ్‌ల్యాబ్‌లు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనల్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. అదనపు అవసరాల అంచనాల మేరకు




విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలులోని జిజిహెచ్‌లలో సీటీ స్కాన్లను ఏర్పాటు చేస్తారు. విశాఖపట్నంలోని జిహెచ్ సిసిడి( గవర్నమెంట్ హాస్పిటల్ ఫర్ చెస్ట్ అండ్ కమ్యునకబుల్ డిసీజెస్)లో మొదటి సారిగా సిటి స్కాన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయనున్న ఈ పరికరాలకు రూ.27 కోట్లు వ్యయమవుతుంది. ఇప్పటి వరకు 18 జీజిహెచ్‌లలో 21 సిటి స్కాన్ పరికరాల ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు.

మంత్రి ఆమోదం మేరకు శ్రీకాకుళం, నెల్లూరు, తిరుపతిల్లోని జీజిహెచ్‌లలో గుండె పరీక్షలు చేసే 3 క్యాథ్‌ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా ఏర్పాటయ్యే ఈ పరికరాల కొనుగోలు ఖరీదు దాదాపు రూ.17 కోట్లు. ఇప్పటి వరకు విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఒంగోలు, కర్నూలు, కడప మరియు అనంతపురం జీజీహెచ్ లలో క్యాథ్ ల్యాబ్ ల ద్వారా గుండె సంబంధిత సమస్యల్ని పరీక్షించి యాంజియోగ్రామ్, స్టెంట్ల ఏర్పాటు సేవలందిస్తున్నారు.

## గంజాయి బ్యాచ్‌కి
# జగన్ పరామర్శ సిగ్గుచేటు

**- సోమిరెడ్డి ధ్వజం**

అమరావతి (చైతన్యరథం): గంజాయి బ్యాచ్, నేరస్థులను పరామర్శించి సభ్య సమాజానికి జగన్ ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిలదీశారు.



ఏడాది క్రితం ప్రజలిచ్చిన చారిత్రక తీర్పు గుణపాఠం ఇంకా జగన్ రెడ్డి మైండ్‌కి ఎక్కినట్టుగా లేదు. సీఎం పదవికి ఎలాగూ వన్నె తేలేకపోయిన ఆయన మాజీ సీఎం గౌరవాన్ని కూడా కాపాడుకోలేకపోతున్నాడు. తెనాలిలో రౌడీషీటర్లకు పోలీసులు ఇచ్చిన ట్రీట్మెంట్‌ను రాష్ట్రమంతా హర్షిస్తోంది. శాంతిభద్రతలను కాపాడేందుకు అలాగే కఠినంగా వ్యవహరించాలని కోరుకుంటోంది. అయితే జగన్ మాత్రం గంజాయి గ్యాంగును, బ్లేడ్ బ్యాచ్‌ను, ఆడబిడ్డలను వేధించిన వారికి అండగా ఉంటాననడం సిగ్గుచేటు. 9 కేసుల్లో నిందితులు, రౌడీషీటర్లయిన వారిని పరామర్శించేందుకు తెనాలి వెళ్లాలనుకోవడం దుర్మార్గం. 11 సీట్లకు పరిమితమైనా రాని మార్పు ఇక భవిష్యత్తులోనూ రావడం అనుమానమేనని ఎక్స్‌లో సోమిరెడ్డి చురకలు వేశారు.

# ఫేక్ సర్టిఫికెట్లు జారీ చేస్తే క్రిమినల్ కేసులు



- అర్హత కలిగిన క్రీడాకారులకే ఉద్యోగవకాశాలు
- పారదర్శకంగా మెగా డీఎస్సీ అభ్యర్థుల వడపోత ప్రక్రియ
- ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చినా, తీసుకున్నా కఠిన చర్యలు
- క్రీడా సంఘాలకు, అభ్యర్థులకు శాప్ ఛైర్మన్ రవినాయుడు హెచ్చరిక

విజయవాడ (చైతన్యరథం): మెగా డీఎస్సీలో భాగంగా స్పోర్ట్స్ కోటా కింద రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న 421 పోస్టులకు సంబంధించి ఫేక్ సర్టిఫికెట్లు జతపరిచే అభ్యర్థులు, ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేసే క్రీడా సంఘాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు హెచ్చరించారు. విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో శాప్ పరిపాలనా అధికారులు, పలు విభాగాల బాధ్యులతో సోమవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటా కింద భర్తీ చేయనున్న ఉద్యోగాల విషయంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు పకడ్బందీగా, పారదర్శకంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను చేపట్టాలన్నారు. ఉద్యోగానికి అర్హత కలిగిన ఏ ఒక్క క్రీడాకారుడు నష్టపోకుండా నిష్పక్షపాతంగా, అవినీతికి తావులేకుండా ఎంపిక జరగాలన్నారు. మెగా డీఎస్సీని అడ్డుపెట్టుకుని ఇప్పటికే కొన్ని స్పోర్ట్స్ అసోసియేషన్లు, ఫెడరేషన్లు ఫేక్ సర్టిఫికెట్లు ఎరవేసి సొమ్ము చేసుకుంటూ క్రీడాకారుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నాయని వివరించారు. ఉద్యోగానికి కావాల్సిన అర్హతను కల్పిస్తూ ఫేక్ సర్టిఫికెట్లు జారీ చేసి స్పోర్ట్స్ అసోసియేషన్ల నిర్వాహకులు లక్షలు కాజేస్తున్నారని వెల్లడించారు. దీనికి సంబంధించి ఇప్పటికే తమ దృష్టికి కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మెగా డీఎస్సీని సమర్థవంతంగా నిర్వహించడమే లక్ష్యమని, దానికి అనుగుణంగా డీఎస్సీ స్థాయి అధికారితో క్రీడాకారుల సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తామన్నారు. ఫేక్ సర్టిఫికెట్లు తీసుకున్నా, ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరినీ ఉపేక్షించే ప్రసక్తే లేదని, ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫేక్ సర్టిఫికెట్ల గుర్తింపునకు ప్రత్యేక బృందం పనిచేస్తుందన్నారు. అలాగే ఫోర్జరీ సంతకాలు, ఫేక్ సర్టిఫికెట్ల జారీకి పాల్పడిన అసోసియేషన్ల ప్రెసిడెంట్లు, సెక్రటరీల పదవులను జీవితకాలం రద్దు చేస్తామన్నారు. క్రీడాకారుడు ఏ సంవత్సరంలో అయితే ఆడాడో అదే సమయంలో ప్రెసిడెంట్‌గా, సెక్రటరీగా ఉన్నవారి సంతకాలతోపాటు దానికి సంబంధించిన ఆధారాలను కూడా పరిశీలిస్తామన్నారు. ఫేక్ సర్టిఫికెట్లకు అడ్డుకట్ట పడాల్సిందేనని, జిల్లాస్థాయి కమిటీ దగ్గరే పూర్తిస్థాయిలో పక్కాగా అభ్యర్థుల వడపోత జరగాలని ఆదేశించారు. దీనిపై రాష్ట్ర కమిటీ మరింత పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే వారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా అభ్యర్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామని, అలాగే భవిష్యత్తులో ఫేక్ సర్టిఫికెట్లకు తావివ్వకుండా డిజి లాకర్ సిస్టమ్‌ను మరింత వాడుకలోనికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏఓ ఆర్.వెంకట రమణ నాయక్, టీఎస్ఓ ఎస్వీ రమణ, ఎస్ఓలు కోటేశ్వరరావు, మహేష్, సురేంద్ర, కిషోర్, ఏడీలు వేణు, మల్లేశ్వరిభాయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఐడీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వేగుళ్ళ లీలాకృష్ణ



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఐడీసీ) 38 వ ఛైర్మన్‌గా కోనసీమ జిల్లా మండపేటకు చెందిన వేగుళ్ళ లీలాకృష్ణ సోమవారం సంస్థ ప్రధాన కార్యాలయంలో పదవి భాధ్యతలు చేపట్టారు. అనంతరం లీలా కృష్ణ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో నీటి పారుదల అభివృద్ధి సంస్థను ముందుకు నడిపించే భాధ్యతను అప్పగించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, కూటమి ప్రభుత్వం తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో సంస్థను విజయపథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తద్వారా రైతులకు కూడా నిస్వార్థంగా సేవ చేసి, రైతుల అభివృద్ధికి దోహదపడతానని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ముందుగా చైర్మన్ గా భాధ్యతలు చేపట్టిన వేగుళ్ళ లీల కృష్ణను అభినందిస్తూ,గత కొన్ని సంవత్సరాలుగా లీలా కృష్ణ ప్రజలకు చేసిన సేవలకు, ఆయన కష్టానికి తగిన గుర్తింపు లభించినందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పదవులు చేపట్టి ప్రజలకు సేవనందించాలన్నారు. అనంతరం వేగుళ్ల లీలా కృష్ణకు రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ, మండపేట, కొత్తపేట శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వేగుళ్ళ జోగేశ్వర రావు, బండారు సత్యనారాయణ రావు, ఇతర నాయకులు అభినందనలను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఐడిసి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శేషం తిరుమల రావు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# మరింత నీచస్థాయికి దిగజారుతున్న జగన్

- గంజాయి బ్యాచ్‌కు, రౌడీ షీటర్లకు మద్దతు?
- క్రిమినల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు నేడు తెనాలికి పులివెందుల ఎమ్మెల్యే
- కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టడమే అసలు లక్ష్యం
- కానిస్టేబుల్‌పై హత్యాయత్నం కేసులో నిందితులకు పరామర్శ పేరుతో డ్రామా
- వైసీపీ అధ్యక్షుడి ఆలోచనకు షాక్‌లో పార్టీ నేతలు
- తమకే నష్టం కలిగిస్తుందని ఆందోళన
- ఛీత్కరించుకుంటూ, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న ప్రజలు



అమరావతి (చైతన్యరథం): ఇంతకంటే లోతుకు ఇక దిగజారరు అనుకున్న ప్రతి సారీ వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నేతలు మరింత దిగజారి వ్యవహరిస్తున్నారు. కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టడం తమ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకున్న వైసీపీ ఆ తరహా ఆలోచనలు మానుకోకపోగా...వాటికిమరింత పదును పెడుతోంది. ఇందులో భాగంగా రౌడీషీటర్లకు, గంజాయి బ్యాచ్‌కు జగన్ మద్దతు ఇస్తున్నారు. తెనాలిలో పోలీసు కానిస్టేబుల్‌పై హత్యాయత్నం చేసిన రౌడీ షీటర్లకు పోలీసులు గట్టిట్రీట్మెంట్ ఇచ్చారు. ఆ వీడియో బాగా వైరల్ అయ్యింది. అయితే వాళ్లు కరుడు గట్టిన నేరస్థులు అని తేలడంతో సమాజం కూడా పోలీసు చర్యలను సమర్థించింది. కానీ దీని నుంచి కూడా రాజకీయ ప్రయోజనం కోరుకుంటున్న జగన్ ...రౌడీషీటర్లను పరామర్శించడం ద్వారా తన మార్కు నీచ రాజకీయానికి తెర తీస్తున్నారు. తెనాలి వెళ్లి ఆ రౌడీ షీటర్లను పరామర్శిస్తాను అని జగన్ చెప్పడంపై వైసీపీ జిల్లా నేతలు ఉలిక్కిపడ్డారు. వద్దని వేడుకుంటున్నారు. ఈ పర్యటన రాజకీయంగా ఉపయోగపడకపోగా... ప్రజల్లో మరింత చులకన అవుతామని చెపుతూ... ఆరౌడీ షీటర్ల నేర చరిత్రను వివరించారు. అయితే ఇవన్నీ సమాజానికి తెలిదు... మనం వెళితే మైలేజ్ వస్తుందని జగన్ 3వ తేదీ పరామర్శకు సిద్ధం అవుతున్నారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి గంజాయి బ్యాచ్‌కు, రౌడీ షీటర్లకు మద్దతుగా వెళ్లడం కంటే దారుణం ఇంకా ఏముంటుంది? సీఎంగా ఉండి తన హయాంలో దళితులపై, మైనారిటీలపై దమనకాండను కనీసం ఖండించని జగన్... ఇప్పుడు రౌడీ షీటర్లకు మద్దతుగా పరామర్శకు వెళతాను అనడం నిజంగా సిగ్గులేని చర్య. జగన్ చేస్తున్న ఈ ఆలోచనతో వైసీపీ నేతలు సైతం అంతర్మథనం చెందుతున్నారు. ఈ గేమ్ తమను పూర్తిగా డిఫెన్స్‌లోకి పడేస్తుందని భయపడుతున్నారు.

గుంటూరు జిల్లా తెనాలి ఐతానగర్‌లో ఇటీవల పోలీసుల లాఠీ దెబ్బలు తిన్న నేరస్తుడు జాన్ విక్టర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. నేర చరిత్ర ఉన్న వ్యక్తులకు మద్దతుగా నిలబడటం నాయకత్వ లక్షణమా అని ప్రశ్నిస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్, గంజాయి బ్యాచ్, మాఫియా కార్యకలాపాలతో సంబంధాలు ఉన్న కుటుంబాన్ని పరామర్శించడాన్ని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసులు ఎన్ని అక్రమాలకు పాల్పడినా మౌనంగా ఉండి, ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం 'పరామర్శ' అనే పేరుతో జగన్ డ్రామా ఆడుతున్నారని ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు.

కానిస్టేబుల్ పై హత్యాయత్నం కేసులో నిందితులకు తెనాలి పోలీసులు లాఠీ ట్రీట్మెంట్ ఇచ్చారు. గంజాయి బ్యాచ్ ఆగడాలకు చెక్ పెట్టేందుకే పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. తెనాలి టూ టౌన్ పోలీసు కానిస్టేబుల్ చిరంజీవిపై హత్యాయత్నం కేసులో ఆ ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి సేవించి నేరాలకు పాల్పడే ముఠాగా ఆ ముగ్గురికి క్రిమినల్ హిస్టరీ ఉంది. ఒక్కొక్కరిపై 9 చొప్పున ఇప్పటికే కేసులు ఉండగా, గతంలోనే రౌడీ షీట్లు ఓపెన్ చేశారు. కానిస్టేబుల్ పై హత్యాయత్నాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసు డిపార్ట్‌మెంట్ ఆ క్రమంలోనే గంజాయి బ్యాచ్‌కు ట్రీట్మెంట్ ఇచ్చింది. పోలీసుల చర్యలపై స్థానికంగా ప్రశంసలు వస్తున్నాయి. జగన్ రెడ్డి మాత్రం నిందితులకు పరామర్శ పేరుతో మరో డ్రామాకు తెరలేపారు.

# జలరవాణాతో యువతకు ఉపాధి

- టూరిజం, ఇన్‌లాండ్ వాటర్ వేస్ సంయుక్త ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులు
- రోడ్డు, రైల్ రవాణా ఛార్జీలతో పోల్చితే జల రవాణాకు ఖర్చు తక్కువ
- మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్పష్టీకరణ
- ఏపీఐడబ్ల్యూఏ 2వ వార్షికోత్సవం సందర్భంగా బోట్ మారథాన్ ప్రారంభించిన మంత్రి




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో జలరవాణా ద్వారా అధిక పెట్టుబడులే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని, జల రవాణా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు,మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్‌లాండ్ వాటర్‌వేస్ అథారిటీ(ఏపీఐడబ్ల్యూఏ) ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విజయవాడ పున్నమి ఘాట్ నుండి బోట్ మారథాన్ కార్యక్రమాన్ని మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇన్‌లాండ్ వాటర్ వేస్, టూరిజం శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. దీంతో అటు ప్రభుత్వానికి ఆదాయం కలగడంతో పాటు ఇటు యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

సాంప్రదాయ రవాణా మార్గాలైన రోడ్, రైల్ సరుకు రవాణా విధానాలతో పోల్చితే ఇన్ లాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్ట్ తక్కువ ఖర్చుతో కూడిన విధానమన్నారు. రోడ్డు రవాణాతో పోల్చితే జల రవాణా ద్వారా దాదాపు 50 శాతం తక్కువ ఖర్చుతో సరుకును గమ్యస్థానానికి చేర్చవచ్చన్నారు. అదీ కాకుండా రోడ్డు, రైలు మార్గాల్లో వాహనాల ట్రాఫిక్‌ను కూడా తగ్గించవచ్చు అన్నారు. దేశంలోనే రెండో అతి పెద్ద తీర ప్రాంతం కలిగిన మన రాష్ట్రంలో మొత్తం 1,555 కిలోమీటర్ల పరిధిలో నావిగేషన్‌కు అనుకూలమైన జల మార్గాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో 900 కిలోమీటర్ల వరకు జాతీయ జల మార్గాలు ఉండటం విశేషమన్నారు. ఈ జల మార్గాల ద్వారా పోర్ట్ కనెక్టివిటీ పెరుగుతుందన్నారు. అంతేకాకుండ పర్యాటకానికి ఊతమిస్తుందన్నారు. పీపీపీ మోడల్‌లో ఆయా ప్రాజెక్ట్ లను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇన్‌లాండ్ క్రూయిజ్ టూరిజంను ప్రోత్సహించడం తమ వ్యూహమన్నారు. ఇందులో భాగంగా రీజనల్ ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అలాగే రూ. 201.50 కోట్ల నిధుల సహాయం కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఈ నిధులతో ఆర్ఓ-ఆర్ఓ టెర్మినల్స్, వాహనాలకు రూ.153 కోట్లు, క్రూయిజ్ నౌకలు, డ్రెడ్జర్లు, డాక్ ఫెసిలిటీలకు, జల ఆధారిత టూరిజం మౌలిక వసతుల కల్పన చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.

### మూడింతలు పెంచేలా..

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న జల రవాణా మార్గాలను మూడింతలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ చర్యలు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఊతమిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని జల రవాణా మార్గాలు.. జల రవాణాకు ఉన్న అపారమైన అవకాశాలపై ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించి అనంతరం అవసరమైన చర్యలు చేపడతామని వివరించారు. కృష్ణా, గోదావరి సహా నదులు, కాలువల్లో జలరవాణా చేపడతామని, జల రవాణా ద్వారా ప్రయాణికులను తక్కువ చార్జీతో సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతామని, జలరవాణా ద్వారా పలు మార్గాల్లో  బొగ్గు, సిమెంట్ , రవాణాను చేపట్టనున్నామని తెలిపారు. మరీ ముఖ్యంగా జల రవాణా మార్గాలు పర్యావరణానికి అత్యంత అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ జెడ్ శివప్రసాద్, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ సీఈ రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులే ప్రభుత్వ లక్ష్యం



- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
- ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి

కోటబొమ్మాళి (చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన వినతులను మంత్రి అచ్చెన్నాయుడు స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు.

ప్రజా దర్బార్‌కు జిల్లా నలుమూలల నుంచి ప్రజలు భారీగా రావటంతో కార్యాలయంలో సందడి వాతావరణం సంతరించుకుంది. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ పెద్ద ఎత్తున వినతులు అందాయి. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి నాలుగు మండలాల అధికారులు హాజరయ్యారు. అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

వినతులు అక్కడే పరిష్కారం అయ్యేవిధంగా ఫలితాలు వస్తున్నాయని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్, రెవెన్యూ, రహదారులు, తదితర శాఖల అధికారులు  పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో గంజాయికి అడ్డాగా తెనాలి

- రెండు గ్యాంగ్‌లతో మాఫియా నడిపారు
- గంజాయి మత్తులో ఆ గ్యాంగ్‌ల అరాచకాలకు అంతులేదు
- బాధితులకి జగన్ ఏం సమాధానం చెబుతారు
- రాజకీయ లబ్ధి... సమాజంలో చీలికల కోసమే తెనాలి పర్యటన
- మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శ



విజయవాడ (చైతన్యరథం): ఎంతో చరిత్ర కలిగిన... కళల కాణాచిగా ఉన్న తెనాలిని గత వైసీపీ ప్రభుత్వం గంజాయికి అడ్డాగా మార్చేసిందని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ మండిపడ్డారు. రెండు గ్యాంగ్‌లను సృష్టించి ప్రాంతాలవారీగా గంజాయి అమ్ముకునే హక్కు కల్పించింది.. గంజాయి మత్తులో ఈ గ్యాంగ్ లు సృష్టిస్తున్న అరాచకాలకు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం విజయవాడలో మీడియాతో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ తెనాలి పర్యటనతో రాద్ధాంతం సృష్టించి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని, సమాజంలో చీలికలు తేవాలని జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. గంజాయి మత్తులో అరాచకాలు చేసే రౌడీ షీటర్లను పరామర్శించడానికి జగన్ వస్తున్నారా అంటూ సూటిగా ప్రశ్నించారు. శాంతి భద్రతలను కంట్రోల్ చేయాల్సింది పోలీసులేనని, తప్పు చేసిన వారికి కులం ఏమిటిని ప్రశ్నించారు. జగన్ వాస్తవాలు తెలుసుకుని తెనాలిలో పరామర్శకు రావాలని హితవు పలికారు. గంజాయి గ్యాంగ్‌ల వల్ల తెనాలి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, కష్టాలు తెలుసుకొని జగన్ పరామర్శకు రావాలి. గంజాయి మత్తులో ఆ గ్యాంగులు చేస్తున్న అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. వాళ్లలో వాళ్లు చంపుకోవడంతోపాటు ప్రజలపై దాడులకు పాల్పడుతున్నారు. ఈదర పూర్ణచంద్ అనే ఆదర్శ రైతు కుమారుడు కార్తీక్ ముంబయిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. గత ఏడాది మే 1వ తేదీన ఆ యువకుడు తెనాలి వచ్చి బైక్ మీద వెళ్తుంటే గంజాయి బ్యాచ్ అడ్డగించి దారుణంగా దాడి చేశారు. గంజాయి గ్యాంగ్‌లు తన పక్కన ఉన్నాయని గత వైసీపీ శాసనసభ్యుడు ఎంత అహంకారంతో మాట్లాడారో మనందరికి తెలుసు. తెనాలిలో ఎలక్షన్లను ఐదు నిమిషాల్లో ముగిస్తామని, కళ్లు మూసి తెరిచేలోపు మొత్తం పని ముగిస్తామని బీరాలు పలికారు. అందులో భాగంగానే పోలింగ్ బూత్ లో సుధాకర్ అనే ఓటరుపై విచక్షణ లేకుండా దాడి చేశారు. అలజడి సృష్టించాలని చూశారు. అయితే పోలీసులు, ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండటంతో ఆయన ప్లాన్ విఫలమయింది. గంజాయి మత్తులో ఆ గ్యాంగ్‌లు ఎంతకైనా తెగిస్తున్నాయి. ఐతానగర్ ఏరియా లో ఇళ్లలోనే గంజాయి పెంచారు. తెనాలి దగ్గర్లో తేలప్రోలు ఉంది. అక్కడ ముస్లిం కుటుంబాలు ఎక్కువ. వారి పిల్లలు స్కూళ్లు, కాలేజీలకి వెళ్ళి రావాలంటే ఐతానగర్ మీదుగా రాకపోకలు సాగించాలి. తేలప్రోలు ప్రజలు గంజాయి ముఠాలకి భయపడిపోయారు. కొల్లిపర మండలం వల్లభాపురం అనే ఊరు ప్రశాంతంగా ఉండేది. అక్కడా గంజాయి అమ్మి యువతను తప్పుదోవ పట్టించారు.

### పట్టుకోవడానికి వస్తే దాడులు

గంజాయి మూలాలు వెదుకుతూ స్మగ్లర్లను పట్టుకోవడానికి రాష్ట్రానికి వచ్చిన తెలంగాణ పోలీసులపై దాడి చేశారు. అదీ వైసీపీ అరాచక తీరు. వైసీపీ వాళ్లు శాంతి భద్రతలు అంటే లెక్కలేనట్లు వ్యవహరిస్తూ ఎంతోమందిని ఇబ్బందుల పాలు చేస్తున్నారు. గంజాయి నిర్మూలనకు ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించి నిప్పుపెడితే... అటువంటి అధికారులను ట్రాన్స్‌ఫర్ చేసిన చరిత్ర గత పాలకులది. ప్రశాంత వాతావరణంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పని చేస్తుంటే... కావాలని లేనిపోని వివాదం సృష్టించి సమాజంలో చీలిక తీసుకురావాలని జగన్ చూస్తున్నారు. అందుకే తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శించాలనే నిర్ణయం తీసుకున్నారు. గతంలో అమలాపురంలో ఇలాంటి వివాదమే సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. ఇప్పుడు తెనాలిలో కూడా అలాంటి పన్నాగమే రచించారు. జగన్ ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకొని తన నిర్ణయాన్ని  పున:పరిశీలించుకోవాలని మంత్రి నాదెండ్ల హితవు పలికారు..

# నేరస్థులకు కుల, మత రంగులద్ది రాజకీయం

- జగన్ తీరుపై హోంమంత్రి అనిత మండిపాటు
- పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయి
- సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ ప్రారంభించిన మంత్రి



విజయవాడ (చైతన్యరథం): నేరస్థులకు కులం, మతం అంటూ రంగులు పూసి జగన్ రెడ్డి నీచ రాజకీయాలు చేస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. కానిస్టేబుల్‌పై హత్యాయత్నానికి పాల్పడిన రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌కు పోలీసులు బుద్ధిచెబితే ఆ నేరస్థుల పరామర్శకు జగన్ రెడ్డి వెళ్లాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. విజయవాడలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ భవనాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ పోలీసులు ముందున్నారు, టెక్నాలజీ ద్వారా నేరాలకు ఏపిలో అడ్డుకట్ట వేస్తున్నాం. కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను ఇకపై నిర్మిస్తాం. హాట్ స్పాట్‌లు ఎక్కువగా ఉన్న విజయవాడ లాంటి చోట పటిష్టమైన భద్రత అవసరం. ఎన్.టి.ఆర్.జిల్లా డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ప్రజల భాగస్వామ్యంతో నేరాలను అరికడుతున్నాం. పోలీసు స్టేషన్ కి ఫిర్యాదు దారులు వస్తే పరిసరాలు ప్రభావితం చేస్తాయి,పోలీసు స్టేషన్‌లో జిమ్, యోగా రూమ్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం, నేరస్తులకు భయం కలిగేలా ఏపి పోలీసుల పనితీరు ఉంది, విజయవాడలో గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లకు పోలీసులు చెక్ పెట్టారు. నేరాల నియంత్రణకు టెక్నాలజీ ఎంతో ఉపయోపడుతుంది, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నారు, అది ఇన్విజిబుల్ పోలీసింగ్‌తో సాధ్యం అవుతోంది, గంజాయ్ నిర్మూలనలో ఈగల్ టీమ్ పనితీరు బాగుంది, శాంతి, భద్రతలు రక్షించాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుంది. తెనాలిలో రౌడీ షీటర్లపై పోలీసుల ఓపెన్ ట్రీట్ మెంట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. శాంతి భద్రతలను కంట్రోల్ చేయాల్సింది పోలీసులేనని తెలిపారు. తప్పు చేసిన వారికి కులం ఏంటి మతం ఏంటని ప్రశ్నించారు. పోలీసులపై దాడి చేసే వారికి కూడా రాజకీయ రంగు పులమటం ఏంటని నిలదీశారు. గత జగన్ ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే రెక్కలు విరిచి కొట్టారని మండిపడ్డారు. పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయని స్పష్టం చేశారు.

విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ... నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సీసీ కెమెరాలు, డ్రోన్స్, పోలీస్ స్టేషన్ ఆధునీకరణకు సహరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. హోం మినిస్టర్ అనితఆధ్వర్యంలో రాబోయే రెండు మూడు ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ మోడరన్ పోలీస్ స్టేషన్ అవుతుందన్నారు. పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు నేతృత్వంలో కార్పొరేట్ కార్యాలయానికి దీటుగా సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది. త్వరలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ విభాగం రాష్ట్రానికే ఆదర్శవంతంగా తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నగర పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు మాట్లాడుతూ ఈ రోజు ఈ పోలీసు స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత , రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), ఎం.ఎల్.ఏ. బొండా ఉమా మహేశ్వరరావు, అధికారులకు నమస్కారాలు తెలుపుతున్నానన్నారు. నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటల లోపే నేరస్థుడిని గుర్తించే ఉద్దేశంతో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పనిచేస్తోందన్నారు. సాంకేతికంగా దేశంలోనే అత్యున్నతంగా ఎదగాలనే లక్ష్యంతో పోలీసుశాఖ కృషి చేస్తోంది. విజయవాడ నగరంలో ఎందరో దితలు ముందుకు వచ్చి పోలీసు శాఖకు అన్ని వేళల సహాయా సహకారాలు అందిస్తున్నారు. వారందరికీ ధన్యవాధాలు తెలుపుతున్నానన్నారు.

ఈ నేపథ్యంలో మా ఆర్ట్స్ రవికుమార్ (చంటి), “కేశినేని డిజిటల్స్”కు చెందిన కేశినేని సరళ కలిసి “మా కేశినేని ఛారిటీ” పేరిట విజయవాడ పోలీసు శాఖ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో నూతన పోలీసు స్టేషన్‌కు ఒక ఎల్ఈడీ స్క్రీన్ ను అందించారు. ప్రజలు వివిధ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చిన్నపిల్లలకు డ్రగ్స్, బెట్టింగ్, ఈవ్ టీజింగ్ వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాల ప్రభావం, ట్రాఫిక్ నియమాల గురించి వీడియోల రూపంలో అవగాహన కల్పించే విధంగా ఒక పెద్ద ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసిన వాహనాన్ని అతి త్వరలోనే అందిస్తామన్నారు.

# సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం

- మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- ఈ నెల 12 నుంచి 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్‌లో అమలు
- కొడాలి మార్కెట్‌యార్డ్ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి



అవనిగడ్డ (చైతన్యరథం): పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికాహార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ నెల 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్‌కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్‌గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ బియ్యం పండిస్తున్న అన్నదాతల గౌరవం పెంచేలా రైతు చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్‌కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకోవడంతో కూటమి ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే ధాన్యం బకాయిలు రైతులకు చెల్లించాం. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రం కొనుగోలు చేయని విధంగా ఖరీఫ్, రబీలో కలిపి దాదాపు 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. దానికి సంబంధించి రూ. 12,400 కోట్లు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ వేశాం. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం రూ. 360 కోట్లు చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వారిని భాగస్వాములు చేసింది. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటు కల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతికను తీసుకొచ్చామని మంత్రి నాదెండ్ల వివరించారు.

## రైతాంగం కోసం పల్లె పండగ లాంటి కార్యక్రమం

రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకూడదని రైతు సహాయక కేంద్రాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. వ్యవసాయ సిబ్బందిని క్షేత్ర స్థాయికి పంపించి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నాం. వ్యవసాయాన్ని సాంకేతికతో అనుసంధానం చేసి దిగుబడి పెంచుతున్నాం. కాలువలను ఆధునీకరిస్తున్నాం. ఈ ఏడాది ప్రకృతి కూడా సహకరించడంతో 34 బస్తాలు పండించే రైతులు 60 బస్తాలు పండించారు. గ్రామాల అభివృద్ధి కోసం పల్లెపండుగ వంటి కార్యక్రమం తీసుకొచ్చాం. అలాంటి కార్యక్రమమే రైతుల కోసం తీసుకొస్తామని మంత్రి నాదెండ్ల తెలిపారు.

## పారదర్శకత కోసమే ప్రజా పంపిణీ వ్యవస్థ

ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటువంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో1.46 కోట్ల కుటుంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకుంటోంది. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకులు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటుంది. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల చెప్పారు.

## సుపరిపాలన మొదలై ఏడాది పోస్టర్ విడుదల

కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తు న్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారన్నారు. ఇందుకు సంబంధించిన సంబంధించిన పోస్టర్ ను నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఛైర్మన్ కొణకళ్ల నారాయణ, అగ్నికులక్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, పార్టీ నాయకులు మండలి రాజేష్, గరికిపాటి శివశంకర్, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చైతన్యరథం

# వెన్నుపోటుకు, గొడ్డలి వేటుకు పేటెంట్ జగన్ రెడ్డిదే

- దొంగే, దొంగా దొంగా అన్నట్లు రేపు వెన్నుపోటు దినం జరుపుతావా
- కూటమి ప్రజా రంజక పాలనను చూసి ఓర్వలేక పోతున్నారు
- అబద్ధాలు, అవాకులు, చెవాకులతో పేలుతున్నారు
- కరపత్రికలో పుంఖానుపుంఖాలుగా అసత్య కథనాలు రాయిస్తున్నారు
- ఎవరిది వెన్నుపోటో దమ్ముంటే చర్చకు సిద్ధమా?
- జగన్‌కు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సవాల్

అమరావతి (చైతన్యరథం): వెన్నుపోటుకు... గొడ్డలివేటుకు పేటెంట్ జగన్ రెడ్డేనని.. దొంగే, దొంగా దొంగా అన్నట్లు జగన్ రెడ్డి ఈ నెల 4న వెన్నుపోటు దినం జరుపుతాననటున్నాడని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ప్రజల సొమ్ము కొట్టేయడంలో, తప్పు చేయడంలో, నేరాలు చేయడంలో వైసీపీ నేతలు నిష్ణాతులని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డిని నమ్ముకుని జైలుపాలైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులే దీనికి ఉదాహరణ. జగన్ రెడ్డికి అంతా తానై నడిచిన ధనుంజయ్ రెడ్డి, పీఎస్ఆర్ ఆంజనేయులు, కృష్ణమోహన్ రెడ్డిలు నేడు ఎక్కడ ఉన్నారు.. జిల్లా జైల్లో కదా? అటుపక్క జేబుదొంగలు, ఇటు పక్క గంజాయి దొంగలు.. ఆ పక్క బ్లేడ్ బ్యాచ్‌ల మధ్యలో కటిక నేల మీద ఈ అధికారులు పడుకుంటున్నారు. పీఎస్ఆర్ ఆంజనేయుల గుంటూరు ఎస్పీగా ఉన్నప్పుడు ఫ్యాక్షనిస్టులు, రౌడీలు భయపడ్డారు, తప్పు చేసిన వారికి వణుకు పుట్టించారు. కాని అతను ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? విజయవాడ జిల్లా జైల్లో ఉన్నాడు ఎందుకు? జగన్ రెడ్డితో స్నేహం చేయడం వలన.. జగన్ రెడ్డిని నమ్మడం వల్ల ఆయన జీవితం జైలుపాలు అయ్యింది. దోపిడీ దారులకు సహకరించిన వీరి జీవితం సివిల్ సర్వీస్ అధికారులందరికీ ఒక గుణపాఠం కావాలి. మద్యం కేసులో కసిరెడ్డి, చాణిక్య, శ్రీధర్ రెడ్డిల అరెస్ట్‌తో జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిపోయింది. అసత్యాలు, అబద్ధాలు, అవాకులుచవాకులతో పేలుతున్నారు. పుంఖాను పుంఖాలుగా అసత్య కథనాలు వాళ్ల కరపత్రికలో రాయిస్తున్నారు. కూటమి ప్రజా రంజక పాలనను చూసి ఓర్వలేక పోతున్నారు. ఐదేళ్ల పాలనలో అందరినీ మోసం చేసిన జగన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని నేడు వెన్నుపోటు దినం అని బయటకు వస్తారని వర్ల రామయ్య నిలదీశారు.

## చర్చకు సిద్ధమా..

బాబాయిని గొడ్డలి వేటుకు బలిచేయడం వెన్నుపోటా? అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 85 శాతం హామీలను చంద్రబాబు అమలు చేయడం వెన్నుపోటా? నీ వెన్నుపోట్లకు, గొడ్డలి వేట్లకు బయపడి..నీ తల్లి, నీ చెల్లి దూరంగా ఉండటం నిజం కాదా? ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలు అమలు చేయలేదు. ఇది కాదా వెన్నుపోటు అంటే ? ఎవరిది వెన్నుపోటో దమ్ముంటే చర్చకు సిద్ధమా? సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజారంజకంగా పరిపాలన అందించింది. కడపలో మహానాడు విజయవంతం కావడమే ప్రజా రంజక పాలనకు నిదర్శనం. బీసీలు, ఎస్సీ, ఎస్టీలను అందరికీ వెన్నుపోటు పొడిచింది వైసీపీనే అని వర్ల రామయ్య దుయ్యబట్టారు.

మైనింగ్ యజమాని జింకా వెంకట నరసయ్యకు మీ తాత రాజారెడ్డి వేసిన పోటుకంటే వెన్నుపోటు మరేదీ ఉండదు. మీ తండ్రి ముఖ్యమంత్రిత్వాన్ని అడ్డుపెట్టుకొని లక్షకోట్లు కొల్లగొట్టారు.. దీనికంటే పెద్దపోటు ఎక్కడ ఉంటుంది. రూ. 43 వేల కోట్లు కొల్లగొట్టారని..మీ మీద భారత దేశంలో అత్యున్నత దర్యాప్తు సంస్థ సీబీఐ 11 ఛార్జ్ షీట్‌లు వేసింది. సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారు చేశారా? ఓట్లకోసం మహిళలను మభ్యపెట్టి మోసం చేసింది మీరుకాదా? రాబోయే 30 సంవత్సరాలకు కూడా మద్యంపై అప్పుగా డబ్బులు తీసుకుంది మీరు కాదా? మెగా డీఎస్సీ పెడతానని నిరుద్యోగులను మోసం



చేసింది మీరుకాదా? మేము మాట ఇచ్చినట్లే మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నాం.. 16 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వర్గాల నిధులు దారి మళ్లించి మీరు కాదా? మొదటి నెలలోనే అన్న మాట ప్రకారం మేము రూ. 4 వేలకు పింఛన్ పెంచాం. నెలకు రూ. 2,720 కోట్ల చొప్పున ఏడాదిలో రూ. 34 వేల కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నామని వర్ల రామయ్య వివరించారు.

## ఎవరిది వెన్నుపోటు?

దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఈ పథకం కోసం రూ. 2684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఏనాడైనా మీరు మహిళల గురించి ఆలోచించారా? మరి దేనికి మీ వెన్నుపోటు దినం? మీ పాలనలో గర్భిణీ స్త్రీ రోడ్లమీద ప్రయాణిస్తే ప్రసవించిన రోజులు మర్చిపోయారా. నేడు రూ. 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల మేర రోడ్లు బాగుచేశాం. మత్స్యకారులకు వేట నిషేధభృతి రూ. 20 వేలకు పెంచి అందించాం. ఇప్పటికే రూ. 259 కోట్లు ఇచ్చాం. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లు మీ హయాంలో తొలగించడం వెన్నుపోటు కాదా? నేడు మళ్లీ 203 అన్న క్యాంటీన్లు తెరిచాం. రూ. 5 కే రుచికరమైన భోజనం పేదలకు అందిస్తున్నాం. చెత్తపై కూడా పన్నులు వేసిన చెత్త ప్రభుత్వం వైసీపీది. పన్నులు వేసి కూడా 83 లక్షల టన్నుల చెత్తను తొలగించకుండా వదిలేశారు. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు రూ. 990 కోట్లు కేటాయించింది. రూ. 4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టాం. మీ పాలనలో పంచాయతీలను పట్టించుకున్నారా? మీ పార్టీ సర్పంచ్ లే మీకు వ్యతిరేకంగా ధర్నాలు చేసింది గుర్తు లేదా? ఈ సంవత్సరం పాటు సాగిన కూటమి ప్రభుత్వ ప్రజారంజక, ప్రజాస్వామిక, రాజ్యాంగ పాలన వెన్నుపోటా? అరాచక, అప్రజాస్వామిక జగన్ పాలన వెన్నుపోటా ప్రజలే అర్థం చేసుకోవాలని వర్ల రామయ్య అన్నారు.

## మద్యం కుంభకోణం దర్యాప్తుతో వణుకు

2025 -2026 లో బడ్జెట్‌లో బీసీల కోసం రూ. 47,456 కోట్లు కేటాయించాం. జగన్ పాలనలో బీసీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదు? ఆలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులు వేతనం కోసం ఎన్నో దఫాలు వస్తే చీదరించుకుంది మీరు కాదా? నేడు కూటమి ప్రభుత్వంలో నాయీ బ్రాహ్మణులకు రూ. 25 వేలు జీతం ఇస్తున్నాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశాం, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం.

మీ చెత్త కరపత్రికలో చెత్త రాతలు రాసి ప్రజలను మభ్య పెట్టాలనుకుంటారా? ఐదేళ్లలో మీరు గీత కార్మికులకు ఏం చేశారు? మేము స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.. మీరేం చేశారు? సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు గాను మొత్తం రూ. 38 వేలు సబ్సిడీ అందిస్తున్నామని వర్ల వివరించారు. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తుపై వైసీపీ నేతలు గజగజ వణుకుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో రూ.వంద కోట్లకే అక్కడి ముఖ్యమంత్రితో పాటు ముఖ్య నేతలు జైలుపాలు అయ్యారు. ఇక్కడ వేల కోట్ల రూపాయల మద్యం కుంభకోణం జరిగింది. ఇదంతా ప్రజలు గమనించాలి. ప్రజారంజక పాలనకు మద్దతు ఇవ్వాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం



- షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా
- రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్
- కమిషన్ కార్యాలయంలో పదవీ బాధ్యతల స్వీకరణ

విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. విజయవాడలోని ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా కుటుంబ సభ్యుల మధ్య జవహర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఛైర్మన్‌గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా ఎస్సీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్రంలోని దళితులందరూ కూటమి పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

ముందుగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా కేఎస్ జవహర్‌ను నియమించటం దళితులందరికీ సంతోషదాయకమన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన జవహర్‌కు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ బత్తుల జీవ పుత్ర కుమార్, ఛైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యనారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని ఛైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# క్రీడల్లో మరింత మెరుగ్గా రాణించాలి

- శాప్ ఛైర్మన్ రవినాయుడు



విజయవాడ (చైతన్యరథం): ఏపీ తరుపున క్రీడల్లో రాణిస్తున్న ప్రతీ ఒక్కరికీ సంస్థ తరుపున పూర్తి సహ కారం అందిస్తామని, దానికి అను గుణంగా క్రీడల్లో మరింత మెరుగ్గా రాణించి అత్యధిక పతకాలు సాధించి పెట్టాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆకాంక్షించారు. మహారాష్ట్రలోని పూణెలో మే 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ జరిగిన 3వ కుడో (మార్షల్ ఆర్ట్స్) నేషనల్ ఛాంపియన్‌షిప్ కప్ 2025-26 పోటీల్లో ఏపీ తరుపున ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు విజయవాడ లోని శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్‌ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యక్తిగత విభాగంలో పాల్గొని 5 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్, 5 బ్రాంజ్ మెడల్స్ సాధించి నట్లు శాప్ ఛైర్మన్‌కు వివరిస్తూ మెడల్స్ ను చూపించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ ప్రశంసిస్తూ భవిష్య త్తులో మరిన్ని విజయాలు సాధించా లని ప్రోత్సహించారు.

బీహార్ వేదికగా మే 2వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ జరిగిన 7వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2025 పోటీల్లో సెపక్‌తక్రా టీమ్ విభాగంలో పాల్గొని బ్రాంజ్ మెడల్ గెలిచినట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు శాప్ ఛైర్మన్‌కు వివరించారు. ఈ సందర్భం గా వారిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## గంజాయి బ్యాచ్, సంఘవిద్రోహులకు

# జగన్ పరామర్శ సిగ్గుచేటు

- తెనాలి ఘటనలో పోలీసుల చర్యకు సమాజం మొత్తం మద్దతు
- బెంగలూరు నుండి ఏపీకి రావాలంటే ఎవరో ఒకరు చావాలా
- లేదా జగన్ భాగస్వాముల్లో ఎవరో ఒకరు జైల్లో పడాలా?
- నేరస్థులను పరామర్శించడమే పనిగా పెట్టుకున్నారు
- మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ధ్వజం



అమరావతి (చైతన్యరథం): జగన్ బెంగళూరు నుండి ఏపీకి రావాలంటే ఎవరో ఒకరు చావాలా? లేదా జగన్ భాగస్వాముల్లో ఎవరైనా జైల్లోకి వెళ్లాలా అని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వ్యంగ్యంగా ప్రశ్నించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం విలేఖరుల సమావేశంలో ఎంఎస్ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ గంజాయి ముఠా సభ్యులను, రౌడీ షీటర్లను, విద్రోహ శక్తులను పరామర్శించడమేమిటని నిలదీశారు. జైళ్లకు వెళ్లి మరీ పరామర్శ చేయడం జగన్ నేర చరిత్రకు నిదర్శనం. ఇది చాలా నీతిమాలిన చర్య. నేరస్థుల ఓదార్పు యాత్రకు జగన్ బ్రాండ్ అంబాసిడర్. ఇతను నేరస్థులను ఓదారుస్తాడే తప్ప దేశం కోసం, రాష్ట్రం కోసం పాటుపడినవారిని పట్టించుకోడు.ప్రజా పోరాటాలు చేసినవారిని ఏరోజూ ఓదార్చడు. నేరస్థుల కోసం ఓదార్పు యాత్రలు చేస్తాడే తప్ప మంచివారి కోసం ఓదార్పు యాత్ర ఏనాడూ చేయలేదు. ప్రజా పోరాటాలు చేసి అసువులు బాసిన వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించిన దాఖలాలు మచ్చుకకు కూడా లేవు. కేవలం నేర చరిత్ర కలిగిన వారి ఇండ్లకు వెళ్లి వారిని పరామర్శిస్తుంటాడు. వైసీపీ హయాంలో ప్రజల్ని హింసించినవారిని, ప్రజల్ని దోచుకున్నవారిని ఓదార్చడం జగన్ నేర ప్రవృత్తిని సూచిస్తోంది. ఇంతకు మించి దిగజారుడు తనం ఉండదు. ప్రతిసారీ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు మరింత దిగజారి వ్యవహరిస్తున్నారు. వీరు రాజకీయ నేతలేనా అనే అనుమానం కలుగుతుంది. జగన్మోహన్ రెడ్డి నేరస్థులను పరామర్శించడానికి కించిత్తు కూడా సంకోచించడంలేదు. కనీసం ఆ పార్టీ నేతలైనా జగన్‌కు చెప్పాలి. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టడమే జగన్ పని. చచ్చిపోయిన పార్టీని బతికించుకోవడమే వైసీపీ ఏకైక రాజకీయ సిద్ధాంతం అని ఎంఎస్ రాజు దుయ్యబట్టారు.

### దళిత ద్రోహి జగన్

గతంలో దళితుల ఓట్లతో గద్దెనెక్కి దళితులపై ఎన్ని అరాచకాలు జరుగుతున్నా పట్టించుకోకుండా చూసీచూడనట్టు వదిలేశాడు. దళితులను ఒక ఆట వస్తువులాగా వాడుకున్నాడు. జగన్ హయాంలో దళితులపై అనేక ఘోరాలు జరిగాయి.. జగన్ పాలనలో జరిగిన దమనకాండలో ప్రాణాలు కోల్పోయిన దళితులు సుబ్రహ్మణ్యం, డాక్టర్ సుధాకర్, వరప్రసాద్, ఓంప్రతాప్ కుటుంబాల వారిని ఏ రోజైన పరామర్శించారా? వారికీ అండగా నిలిచారా? దళితుడిని చంపి డోర్ డెలివరీ చేసిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుని చంకనేసుకుని తిరిగినప్పుడే ప్రజలకు అర్థం అయింది జగన్ ఎంత దళిత ద్రోహి అనేది. జగన్ పాలనలో దళితులపై, మైనారిటీలపై జరిగిన దమనకాండను కనీసం ఖండించను కూడా లేదు. తాడేపల్లి ప్యాలెస్‌కు కూతవేటు దూరంలో మహిళపై అత్యాచారం చేస్తే స్పందించలేదు. ఇప్పుడు మాత్రం నేరస్తులు, దోపిడీదారులు, రౌడీలు, కబ్జాదారులు, మహిళలను వేధించిన వారు, స్కామ్స్ చేసినవారిని పరామర్శిస్తున్నారు. జగన్ రెడ్డి నీచ నేర బుద్ధికి ఇదే నిదర్శనం. తెనాలి ఘటనలో పోలీస్ ట్రీట్మెంట్ ఇచ్చినవారు కరుడుగట్టిన నేరస్తులని తేలడంతో సమాజం మొత్తం పోలీసు చర్యలను సమర్థించింది. కానిస్టేబుల్ పై హత్యాయత్నం కేసులో నిందితులకు జగన్ రెడ్డి మద్దతు ఇస్తున్నాడా? విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై గంజాయి మత్తులో దాడికి పాల్పడినవారు జగన్ దృష్టిలో మంచివారయ్యారు. నడిరోడ్డుపై వాళ్ళు చేసిన అరాచకం రాష్ట్రం మొత్తం చూసింది. ఇంత రాక్షసంగా అరాచకం చేస్తే దాన్ని మార్చి సాక్షి పత్రికలో అబద్ధాలు రాశారని రాజు తప్పుబట్టారు.

### జగన్ పెంచి, పోషించిన మాఫియాలే కారణం..

జగన్ మారడు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధి గురించి ఏ రోజు పట్టించుకోలేదు కానీ, గంజాయి, డ్రగ్స్, మద్యం మాఫియాలను ప్రోత్సహించి, యువతను మత్తు పదార్థాల బానిసలుగా మార్చి, వారిలో నేర ప్రవృత్తిని పెంచడంలో ముందుండి నడిపించారు. జగన్ పెంచి పోషించిన డ్రగ్స్, కల్తీ మద్యమే రాష్ట్రంలో నేరాలకు, ఘోరాలకు కారణం, ఈ నేరాలకు ఆద్యుడు జగన్ రెడ్డే. గంజాయి బ్యాచ్ ఆగడాలకు చెక్ పెట్టేందుకు తెనాలి పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఒక్కొక్కరిపై 9 చొప్పున ఇప్పటికే కేసులు నమోదయ్యాయి. గతంలోనే రౌడీ షీట్లు వున్నాయి.

***జాన్ విక్టర్:*** ఇతనిపై మొత్తం 9 కేసులు ఉన్నాయి. వీటిలో అక్రమమద్యం, దొంగతనం, కిడ్నాప్, ఫోర్జరీ, దాడులు, హత్యాయత్నం కేసులు ఉన్నాయి.

***దోమ రాకేష్ :*** యువతికి వేధింపులు, కిడ్నాప్, దొంగతనం, దాడులు, హత్యాయత్నం కేసులు ఉన్నాయి.

***కరీముల్లా:*** పోలీస్ కానిస్టేబుల్ పై హత్యాయత్నం కేసులో ఇతను నిందితుడిగా ఉన్నాడు.

కరుడుగట్టిన నేరస్తులకు మద్దతు ఇస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పు చేసినవారికి కులం, మతం అంటగట్టి రాష్ట్రంలో అరాచకం సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న జగన్ రెడ్డిని చూసి రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారు. కరోనా సమయంలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను నడి రోడ్డుపై ఈడ్చుకెళ్లినా చర్యలు తీసుకోని వ్యక్తి, సంఘవిద్రోహ శక్తి జగన్. జగన్‌ది మొత్తం నేర స్వభావమే, రాష్ట్రం కోసం, ప్రజల హక్కుల కోసం పనిచేసిన దాఖలాలు లేవు. కేవలం క్రైమ్ పార్టనర్స్ ని పరామర్శిస్తుంటాడు. ప్రజల్ని భయ భ్రాంతులకు గురిచేస్తుంటాడు. రాష్ట్ర ప్రజలు జగన్ నేర స్వభావాన్ని గమనిస్తున్నారు. దుర్మార్గులను రక్షించడమే జగన్ పని. వైసీపీకి, జగన్ ప్రభుత్వానికి సమాధి కట్టి. పిండ ప్రదానం చేసినా జగన్ లో మార్పు లేదు. ముందుకంటే ఇంకా దిగజారిన పార్టీ వైసీపీ. శాంతి భద్రతల గురించి ఆలోచించరు. దళితులంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. ప్రజలు జగన్ రాక్షస మనస్తత్వాన్ని రాష్ట్రప్రజలు ఏనాడో గ్రహించారు. ఎమ్మెల్సీ అనంతబాబు బాధ్యతాయుత పదవిలో ఎమ్మెల్సీగా ఉండి.. తన డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపి అధికార మదంతో డోర్ డెలివరి చేశారు. ఈ సంఘటన పట్ల జగన్ ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలి. మంచి పనులు చేసి పార్టీని ఉనికిలో పెట్టుకోవాలి గానీ హత్యలు చేసినవారిని, మానభంగాలు చేసినవారిని, గంజాయి స్మగ్లర్లని, రౌడీ షీటర్లని, భూకబ్జాదారులను, నేరస్థులను పరామర్శించడమేంటి? రాష్ట్ర ప్రజల పట్ల జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని దీంతో నిరూపితమైందని ఎంఎస్ రాజు స్పష్టం చేశారు.

# భూ కబ్జాలు, వివిధ సమస్యలపై వెల్లువెత్తిన వినతులు

**- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్సీ ఆలపాటి, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్**





అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వాటి పరిష్కారం కోసం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తారు. మంగళవారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్‌లకు అర్జీలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలానికి చెందిన బి. శ్రీ లక్ష్మి గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త మరణించాడని అతని మరణాంతరం తనకు చెందాల్సిన ఆస్తిని దౌర్జన్యంగా వైసీపీ మాజీఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనుచరులు బన్యాల ఆదినారాయణ, బన్యాల నరేష్‌లు ఆక్రమించుకున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన ఎస్కే ఫిరోజ్ ఫిర్యాదు చేస్తూ.. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అండతో సర్వే నెంబర్ 212 లోని సిలింగ్ భూములను గాదిబండ నరసింహారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి పేర్లతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని.. వాటిని రద్దు చేయాలని ఫిర్యాదు చేశారు

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం పుత్తూరి గ్రామంలో ఉన్న తమ భూమి ఆన్‌లైన్‌లో డబుల్ ఎంట్రీ అయ్యిందని.. దాన్ని సరిచేయాలని కె. ఈశ్వరమ్మ గ్రీవెన్స్‌లో నేతలకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు.

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం వెల్వడం అడ్డరోడ్డు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తూ... తాము గత 50 సంవత్సరాల నుండి అడ్డరోడ్డులోని తూర్పు చెరువు పక్కన నివాసం ఉంటున్నామని.. తమకు ఇంటి నెంబర్లు, కరెంట్ అన్ని ఉన్నా.. వైసీపీకి చెందిన కొంతమంది కక్షపూరితంగా తమకు నోటీసులు ఇప్పించి తమ ఇళ్లను పడగొట్టేందుకు చూస్తున్నారని.. దయచేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలానికి చెందిన నటుకుల గురవమ్మ విజ్ఞప్తిచేస్తూ.త్రిపురవంలో తమకు సంబంధించిన భూమిని భుక్యా నాగేశ్వరరావు, భుక్యా నాయక్ అను అన్నదమ్ములు కబ్జా చేశారని.. దీనిపై విచారించి తమకు న్యాయంచేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా ఒంగోలు త్రోవకుంటకు చెందిన మండువ రమేష్ విజ్ఞప్తి చేస్తూ.. తమ స్వాధీనంలో ఉన్న భూమికి నకిలీ డాక్యుమెట్లు సృష్టించి ఒంగోలు వైసీపీకి చెందిన నగర కార్పొరేటర్ సయ్యద్ జలీల్, అతని కుమారులు, మరో పదిమంది వచ్చి తమను బెదిరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు జిల్లా పెదపంజాని మండలం కొలతూరు గ్రామానికి చెందిన పి. విజయలక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు సంబంధించిన భూమిని కబ్జాదారులు ఆక్రమించుకోవడమే కాకుండా.. తమను వేధిస్తున్నారని.. దయ చేసి అధికారులు కలుగ చేసుకొని తమకు న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# ఫాసిస్టు పాలనకు గోరీ కట్టిన రోజు!

వైసీపీ అధినేత జగన్‌రెడ్డి జూన్ 4న వెన్నుపోటు దినంగా పిలుపివ్వడం చూస్తే, ఆయనకు ఓటు వేయని ప్రజలే వెన్ను పోటు పొడిచారన్న అర్థం వస్తోంది. తన పాలనను ప్రజలు తిరస్కరించడాన్ని వెన్నుపోటుగా చిత్రించి ప్రజలనే దోషులుగా చింత్రించే ప్రయత్నం చేస్తున్నాడు. జూన్ 4, భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయానికి ముగింపు పలికిన దినం. ప్రజల చేతుల్లోని ఓటు శక్తి, పాలకులపట్ల సమీక్ష హక్కు ఎంత బలంగా పనిచేస్తుందో మరోసారి నిరూపితమైన దినం. నిజానికి –నమ్మి అధికారమిచ్చిన ప్రజలనే జగన్‌రెడ్డి బలమైన పోటు పొడిచారు. జూన్ 4, ప్రజాస్వామ్యం విజయం సాధించిన రోజు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. మంచి పాలకులను ఎన్నుకొనే స్వేచ్ఛ ప్రజలకే వుంది. ప్రజలు 2019లో జగన్‌పార్టీకి 151 సీట్లిచ్చారు. అది వారి నమ్మకం. అదే ప్రజలు 2024లో అత్యధిక స్థానాలను తెలుగుదేశం కూటమికి ఇచ్చారు. అది ప్రజాభిప్రాయం, అనుభవం ఆధారంగా ఇచ్చిన తీర్పు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు దైవోపదేశమే. తను ఓటమి చెందితే అది ప్రజల వ్యతిరేకత కాదు, ప్రజలను వంచించిన పాలనకు చెల్లించుకున్న మూల్యం. జగన్ పాపాలను, అవినీతిని, అరాచకాన్ని, ఫాసిజాన్ని పాతరేసిన దినం. రాజధాని లేకుండా, పరిశ్రమలు, ఉద్యోగాలు లేకుండా, ప్రాజెక్టులు లేకుండా, అభివృద్ధిని అడ్డుకున్న పాలనను ప్రజలు తిరస్కరించిన దినం. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన పాలకులకు చరమగీతం పాడిన దినం. అసమర్థులను, అరాచకులను ఓడించి ప్రజలిచ్చిన తీర్పు.

వెన్నుపోటు దినం అనే అంశాన్ని చంద్రబాబుపై విమర్శనాత్మకంగా ప్రయోగించి రాజకీయ ప్రయోజనం పొందే రాజకీయ వ్యూహం. ప్రజలలో చంద్రబాబుపై వ్యతిరేకత పెంచేందుకు ఒక గుర్తుగా దీనిని వాడుతున్నారు. ప్రజల మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా, వర్గ విభేదాలు, వ్యక్తిగత విమర్శలవైపు దృష్టి మళ్లిస్తున్నారు. జగన్ ప్రజలకు అన్యాయం జరిగిందనే కోణాన్ని ప్రజల్లో నాటాలని, నమ్మకద్రోహం అనే భావాన్ని జనంలో కల్పించాలని జగన్ వ్యూహం. ఈ రకమైన దినోత్సవాలు ప్రజల అవసరాలు తీర్చగలవా? ఇది నిజంగా ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందా? అనే ప్రశ్న ప్రతి పౌరుడు ఆలోచించాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ప్రజలకు వచ్చే లాభమేమిటి? అది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిదికాదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు దగ్గరయే సరికొత్త కార్యక్రమాలు చెయ్యాలి తప్ప జగన్నాటకాలు ఆడటమేమిటి? ప్రజలు తనకి వెన్నుపోటు పొడిచినట్టు ప్రచారం చేయడం ప్రజాస్వామికతకు విరుద్ధం. ప్రజలు వెన్నుపోటు పొడవలేదు. జగన్ పాలనపై నమ్మకం పోయింది. ఓటమికి కారణం తెలుసుకొనే ప్రయత్నం చేయకుండా ప్రజలే వెన్నుపోటు పొడిచారని ప్రచారం చేస్తూ ప్రజల తీర్పును అపహాస్యం చేయడం దురదృష్టకరం. ప్రజలు ఎప్పుడూ విజ్ఞతతో, అనుభవంతో ఓటు వేస్తారు. పాలకులు ప్రజలను ఒకసారి మాత్రమే మోసం చేయవచ్చు కానీ పదేపదే మోసం చేయ్యడం సాధ్యం కాదు. ప్రజల తీర్పును వెన్నుపోటుగా చూపడం జగన్ ముఠా అజ్ఞానానికి, అహంకారానికి నిదర్శనం. రాష్ట్రంలో ప్రజల అభిమతం ఎలా పనిచేస్తుందో, పాలనమీద ప్రజల విజ్ఞత ఎలా పనిచేస్తుందో నిరూపించిన దినం జూన్ 4. ఎందుకు ప్రజలు తన పాలనపై ఆశ వదిలేసుకొన్నారో అర్థం చేసుకొని, ప్రజాస్వామ్య తీర్పును గౌరవించటం నిజమైన ప్రజాస్వామ్యం. జగన్‌రెడ్డి ఈ మార్గంలో ఆలోచించాలి. లేకపోతే ఆయనే వాస్తవంగా ప్రజల విశ్వాసానికి వెన్నుపోటు పొడిచినట్టు అవుతుంది. జగన్‌కి మళ్లీ అధికారమిస్తే జరిగే పరిణామాలేమిటో జనం తెలుసుకొని విజ్ఞత ప్రదర్శించి విపత్తు నివారించుకొన్నారు.

విషపూరితమైన జె బ్రాండ్ మద్యంతో ప్రజారోగ్యాన్ని పొట్టన పెట్టుకున్న.. ఏపీని గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తయారు చేసిన, ఇసుక, మట్టి, విలువైన ఖనిజాల దోపిడీ, భూముల కబ్జాలతో రాష్ట్రాన్ని యథేచ్ఛగా కొల్లగొట్టిన జగన్ ముఠాను ఏపీ ప్రజలు అధఃపాతాళానికి తొక్కారు. అధికారమదంతో ధర్మాన్ని విస్మరించి అధర్మ పరిపాలన చేసిన జగన్‌రెడ్డిపై జనాగ్రహం కట్టలు తెంచుకొన్నది. గత ఎన్నికలలో 151 సీట్లు ఒక్క వైసీపీనే గెలుచుకున్నది. ఐదేళ్ళు గడిచేసరికి మధ్యనున్న అయిదు అదృశ్యమై 11 సీట్లు మాత్రమే మిగిలాయి. యువత, రైతులు, ఉద్యోగులు, మహిళలు, విద్యావంతులు, వ్యాపారులు, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలు అవినీతి అసమర్ధ పాలనకు చరమగీతం పాడారు. ప్రాంతాలతో నిమిత్తం లేకుండా ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ మొత్తం అన్ని ప్రాంతాలలో ఒకే విధమైన విజయాన్ని కూటమి సాధించింది. జగన్‌రెడ్డి మంత్రివర్గంలో ఉన్న 26మంది మంత్రులలో 24మంది ఘోర పరాజయం పాలయ్యారు. పాత 13 జిల్లాలలో 8 జిల్లాలలో వైసీపీ ఒక్క సీటు కూడా దక్కలేదు. 2019 ఎన్నికల్లో తాము మోసపోయామని గ్రహించిన ప్రజలు 2024లో తమ తీర్పును తిరగరాశారు. తనకు తాను అపర దాన కర్ణుడిగా బిరుదు తగిలించుకొని ఊరేగినా జగన్ నిజ స్వరూపాన్ని జనం తెలుసుకున్నారు. పాలకులు ఎలా ఉండకూడదో తమ తీర్పు ద్వారా రుజువు చేశారు. ఎలాంటి వారు ముఖ్యమంత్రి అవకూడదో ఆంధ్రప్రదేశ్ ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. అధికారం ఉందని ఉచ్ఛనీచాలు మరచి ప్రవర్తించిన వారినందరినీ ప్రజలు రాజకీయంగా మట్టుబెట్టారు. శాసనసభను కౌరవసభగా మార్చి తనను తీవ్రంగా అవమానించిన సభలోకి మళ్లీ ముఖ్యమంత్రిగానే అడుగుపెడతానని చంద్రబాబు చేసిన శపథంలోని ధర్మాగ్రహాన్ని ప్రజలు అర్థం చేసుకొని చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిని చేశారు. కక్షసాధింపు రాజకీయాలను జనం హర్షించబోమని ప్రజలు తిరుగులేని తీర్పు ఇచ్చారు. ఐదు కోట్ల ఆంధ్రులు అందించిన అద్భుత విజయం అది. ఓటర్లు సృష్టించిన ఆ నిశ్శబ్ద విప్లవంలో ప్రజలు గెలిచారు, రాష్ట్రం నిలబడింది.

అవినీతిపరుల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న దీక్షా దక్షలతో సుపరిపాలన, అభివృద్ధికి, పారదర్శకతకు పెద్దపీట వేయగల సమర్థ నాయకుడు అయిన చంద్రబాబుకే పట్టంగట్టారు ప్రజలు. నవరత్నాలతో తలరాతలు మారుస్తానంటూ ఓటర్లను టోకున బురిడీ కొట్టించాలని చూసిన జగన్‌రెడ్డిని తలెత్తకుండా చేశారు. కనీవినీ ఎరుగని రీతిలో ధనం, మద్యం ఏరులై పారించినా, కులం మతం ప్రాంతమని రెచ్చగొట్టినా, అల్లర్లతో దాడులతో ఓటర్లను బెదరగొట్టి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవాలని చూసినా.. ప్రజల విజ్ఞతే విజేతగా నిలిచింది. జగన్ అబద్దాలు, ఆరోపణలు ప్రజలు నమ్మలేదు. కూటమిని గెలిపించుకోవాల్సిన చారిత్రిక అవసరాన్ని ప్రజలు గుర్తించారు. ప్రజలు నీతికి, ధర్మానికి, సమర్థతకు, విశ్వసనీయతకు పట్టంగట్టారు. వైనాట్ 175 అంటూ విర్ర వీగిన జగన్‌రెడ్డి కండ కావరాన్ని మొత్తం కరిగించారు ప్రజలు. నియంతలు ఎవరూ విజేతలుగా నిలవలేరు. ధర్మబద్దంగా, న్యాయబద్దంగా రాజనీతిజ్ఞతతో పాలించే వారిని, దార్శనికులనే ప్రజలు గుర్తుంచుకొంటారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకొని వేలకోట్ల ప్రజాధనం దోపిడిచేసి, వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకొని ముఖ్యమంత్రి పదవి ఇవ్వవలేదని ఆ సొమ్ముతోనే రాజకీయ పార్టీని స్థాపించి కాంగ్రెస్ పార్టీకి, సోనియాగాంధీకి జగన్ పొడిచింది వెన్నుపోటు! తండ్రి అధికారంలో లేకపోతే జగన్ అంత సంపద పోగుపడేదా? రాజకీయ పార్టీ స్థాపించేవాడా? ఇతరులను వెన్నుపోటుదారులుగా చిత్రించడానికి జగన్‌రెడ్డికి అర్హత ఉన్నదా? పాలనలో విఫలమై టక్కుటమార విద్యలతో, దగాకోరు విన్యాసాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. 2019లో ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చి అన్ని పథకాలకు కోతలు పెట్టి అన్నీ వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్. ఆర్థిక నేరగాళ్లు, రాజకీయ కేటుగాళ్లు, వెన్నుపోటుగాళ్లంతా జగన్ ముఠానే!!

**-నీరుకొండ ప్రసాద్**

# వెన్నుపోట్లు.. గొడ్డలివేట్లకు పేటెంట్ జగన్‌రెడ్డే!

- **తొలి ఏడాదిలో 10 శాతం హామీలు కూడా నెరవేర్చలేదు**
- **ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలకు జగన్‌రెడ్డి ఎగనామం**
- **కుంభకోణాల నుంచి దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా**
- **కూటమి ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే 70 శాతం అమలు**

1. బీసీ సామాజికవర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్‌లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా ఆయననే హత్య చేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశాడు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయింది.
2. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు.
3. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఆయనకే వెన్నుపోటు పొడిచాడు.
4. ఎత్తుకుని పెంచిన బాబాయ్‌ను గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకులను కాపాడు తూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడు.
5. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబవ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు.
6. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు.
7. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదలకు వెన్నుపోటు పొడిచాడు.
8. మెగా డీఎస్సీ హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడు.
9. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలు, కార్మికులను వెన్నుపోటు పొడిచాడు.
10. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు.



## కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70 శాతం హామీల అమలు

- మొదటి నెలలోనే సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచి అమలు చేశారు. పెన్షన్ల కోసం నెలకు రూ.2720 కోట్లు.. ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చు చేసింది.
- 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకంతో మాట నిలబెట్టుకుంది.
- దీపం–2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తోంది. ఇప్పటికీ కోటి సిలిండర్లు ఇచ్చింది. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తోంది.
- అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టింది. ఇప్పటికే రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేసింది.
- గత వైసీపీ పాలనలో తెచ్చిన మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవోను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేసింది.
- 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. 21 దేవాలయాల్లో నిత్యాన్నదానం ప్రారంభించనుంది.
- కూటమి పాలనలో చెత్త పన్ను రద్దు చేశారు. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ.. 83 లక్షల టన్నుల చెత్త తీయలేదు.
- ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది.
- కూటమి ప్రభుత్వంలో పంచాయతీలకు రూ.990 కోట్ల నిధులు కేటాయించింది. రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టింది.
- 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించింది.
- 2025–26 బడ్జెట్‌లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించాం.
- నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచింది. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసింది. పవర్ లూమ్స్ 500 యూనిట్లు, హ్యాండ్‌లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తోంది.
- గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించింది.
- స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.
- సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలోవాట్లకు మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందజేస్తోంది.

## అసలైన వెన్నుపోటుదారుడు జగన్‌రెడ్డి

అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదు.. సంక్షేమం–అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు చంద్రబాబు.. అసలైన వెన్నుపోటుదారుడు జగన్‌రెడ్డి వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉంది..జగన్ ముఠా దుష్ప్రచారాలు తిప్పికొట్టి అభివృద్ధి, సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలి.

**- మంగినపల్లి ఎలీషాబాబు,**
**అనలిస్ట్**

# జూన్ 6 నుంచి 19 వరకు బడిబాట

**●సకల సౌకర్యాలతో ప్రారంభంకానున్న నూతన విద్యా సంవత్సరం...**

**● ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, 2 జతల బూట్లు, బెల్టు, టై పంపిణీ**

**●ఈ నెల 12వ తేది నుంచి పాఠశాలల పున: ప్రారంభం**



నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ బడుల్ని సకల సౌకర్యాలతో విద్యార్థుల భవితకు బాటలు వేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. వేసవి సెలవుల తర్వాత ఈ నెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. గత వైసీపీ ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యా వ్యవస్థను నీరు గార్చింది. అయితే కూటమి ప్రభుత్వం వాటిని చక్కదిద్ది విద్యార్థికి ఉచిత విద్యతోపాటు వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు 9 రకాల పాఠశాలలుగా విభజించింది. ఈ విధానాన్ని కొత్త విద్యా సంవత్సరం నుంచే ప్రారంభానికి నాంది పలికింది. బడిఈడు గల పిల్లలు పాఠశాలలోనే ఉండాలనే లక్ష్యంతో బడుల్ని తీర్చిదిద్దింది. ప్రతి తరగతికి ఒక ప్రత్యేక గది, ఒక ఉపాధ్యాయుడితో ఆదర్శ పాఠశాలలు, ప్రాథమికోన్నతలో 6, 7, 8 తరగతుల బాలలు 60 కంటే ఎక్కువ ఉండే పాఠశాలను వర్గోన్నతి కల్పించి ఉన్నత పాఠశాలగా మార్చింది. బాలికలు 10వ తరగతి వరకు సొంతూరులోనే చదువుకునే వీలు కల్పించింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం రాష్ట్రంలోని బడుల్ని తీర్చిదిద్దింది. విద్యార్థికి ఏకరూప దుస్తులు,



2 జతల బూట్లు, బెల్టు, టైతోపాటు ఉచితంగా పాఠ్య, రాత పుస్తకాలను పాఠశాలలు తెరిచిన మొదటిరోజునే అందజేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.

**జూన్ 6 నుంచి 19 వరకు బడి బాట:**

ప్రభుత్వ బడుల్ని బలోపేతం చేయడం, విద్యార్థులను చేర్చుకోవడం కోసం విద్యాశాఖ ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఆ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 6వ తేదీన గ్రామ సభ నిర్వహించి బడిఈడు గల పిల్లల్ని బడిలో చేర్చడం, స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలనే అంశంపై చర్చిస్తారు. 7వ తేదీన గ్రామాల్లోని ప్రతి ఇంటికెళ్లి బాలబాలికల్ని గుర్తించాలి. 8వ తేదీ నుంచి 10 వరకు పాఠశాలల్లో విద్యార్థికి సమకూరే సౌకర్యాలతో కరపత్రాలను ముద్రించి ప్రచారం చేయాలి. అలానే అంగన్‌వాడీలను సందర్శించాలి. బడి మానేసిన పిల్లల్ని గుర్తించి తిరిగి చేర్పించేలా చొరవ తీసుకోవాలి. ప్రత్యేక అవసరాలు గలవారిని గుర్తించి దగ్గరలోని భవిత కేంద్రానికి పంపాలి. 11వ తేదీన మొత్తం కార్యక్రమాలను సమీక్షించడం, లోటుపాట్లను సరిచేసుకోవడం. 12న పునఃప్రారంభం రోజునే పాఠ్య, రాత పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలి. ప్రజాప్రతినిధులతో కలిసి 'అమ్మ ఆదర్శం' కార్యక్రమం నిర్వహించాలి. 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసాలు, బాలల సభ. 16న ఎల్‌పీ కార్యక్రమం. 17న విలీన విద్య, బాలకా విద్య దినోత్సవం ఆచరించాలి. 18న డిజిటలీకరణ, మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన పెంచాలి. 19న ముగింపు కార్యక్రమంగా క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు అందజేయాలి.

# మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**● ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్**

ఆమదాలవలస (చైతన్యరథం): మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, మహిళలకు అన్ని రంగాల్లో స్వయం ఉపాధి కల్పనలో భాగంగా బూర్జ మండలం పెద్దపేట గ్రామ సచివాలయంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారముతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మహిళలకు అన్ని రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని వివరించారు. ఈ కుట్టు మిషన్లో ద్వారా మహిళలు ఆర్థికంగా బలపడి, మరికొందరికి ఉపాధి ఇచ్చే విధంగా ఉండాలని మహిళలకు సూచించారు. మహిళల అభ్యున్నతికి ఆర్థిక బలోపేతానికి అవసరమైన అన్ని పథకాలను ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. నియోజవర్గంలో 500 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లకు అవకాశం కల్పిస్తుందని అన్నారు.



పేదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని వివరించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఈ ఉచిత శిక్షణలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇటువంటి శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ అనేపు రామకృష్ణ, పీరుకట్ల విశ్వ ప్రసాద్ నాయకులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కొండపల్లి



విజయనగరం (చైతన్యరథం): ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. గజపతినగరం నియోజకవర్గం గంట్యాడలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నారు. అందరూ యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లాలో మండల స్థాయిలో యోగా శిక్షణ కార్యక్రమాలు ముగిశాయని గ్రామస్థాయిలో ప్రారంభమవుతున్నాయని ఆయన ప్రకటించారు. విజయనగరం నగరపాలక సంస్థలో మయూరి జంక్షన్లో కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆధ్వర్యంలో యోగా స్ట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. నెల్లిమర్లలో యోగా ర్యాలీ నిర్వహించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**●ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



కోటబొమ్మాళి (చైతన్యరథం): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం క్లాత్ బ్యాగ్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య నివారణలో భాగంగా సాంప్రదాయ వనరులు నుంచి విద్యుత్, సౌర శక్తితో నడిచే వాహనాలను వినియోగించాలని తెలిపారు. జూట్ ఉత్పత్తులతో తయారుచేసిన సంచులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని కోరారు.

# పేదల పాలిట ఆపన్న హస్తం సీఎంఆర్‌ఎఫ్

**● లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**



సాలూరు (చైతన్యరథం): పేదలపాలిట సీఎంఆర్‌ఎఫ్ ఆపన్న హస్తంగా నిలవడం సంతోషంగా ఉందని, అనారోగ్యానికి గురై వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెద్దఎత్తున సీఎంఆర్‌ఎఫ్ నిధులు విడుదల చేస్తున్నారని రాష్ట్ర మంత్రి మహిళా, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. నియోజకవర్గానికి చెందిన పలువురికి ఆమె రూ. 2,49,136 విలువైన నగదును చెక్కుల రూపంలో అందించారు. అనారోగ్య సమస్యల సమయంలో అందిన ఈ ఆర్థిక సాయం పేదలకు ఎంతో దోహదం చేస్తుందని, అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. లబ్ధిదారులు సైతం సీఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించిన ఎంపీ శ్రీభరత్



గాజువాక (చైతన్యరథం): నగరంలోని గాజువాక వికాస్‌నగర్‌లో రూ.9 కోట్లతో ఆధునీకరించిన ఇండోర్ స్టేడియాన్ని విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ మేయర్ పీల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఇక్కడి ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వీరు పేర్కొన్నారు.

## నీట్ పీజీ పరీక్ష వాయిదా... !

దేశవ్యాప్తంగా వైద్య విద్యలో పీజీ ప్రవేశాల కోసం జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నీట్ పీజీ పరీక్ష వాయిదా పడింది. సింగిల్ షిఫ్ట్ లోనే పరీక్ష నిర్వహించాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలే ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. నీట్ పీజీ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉంది. అయితే ఎంబీబీఎస్‌తో పాటు డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు రెండు షిఫ్ట్‌లకు బదులుగా ఒకే షిఫ్ట్ లో పరీక్ష నిర్వహించాలని దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్‌కు ఒకే షిఫ్ట్‌లో పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సింగిల్ షిఫ్ట్ లో పరీక్ష నిర్వహణ సాధ్యం కాకపోవడంతో బోర్డు సోమవారం కీలక నిర్ణయం ప్రకటించింది.

## చంద్రబాబు మానవత్వంతో పేదలకు వైద్య సాయం

● పాలకొల్లులో 78 మందికి సీఎంఆర్ఎఫ్ నిధులు రూ.27 లక్షలు అందజేసిన మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయనిధిని పునరుద్ధరించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 78 మందికి రూ 27 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్యసాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ 11 నెలల పాలనలో 50 వేల 235 మందికి సుమారు 349 కోట్లు వైద్య సాయం అందించారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఆసుపత్రుల యాజమాన్యాలకు వైద్య సేవలు కింద చెల్లించాల్సిన నిధులను సైతం ఎగ్గొట్టగా ప్రభుత్వమే చెల్లించిందన్నారు. గత పాలనలో మిగిలిన వనరులను దోచుకోవడానికి మళ్లీ అధికారంలోకి రావాలనే కోరిక తప్ప చేసిన తప్పులకు పశ్చాత్తాపం లేని జగన్‌ను ప్రజలు ఎప్పటికీ క్షమించరని తెలిపారు. నియోజకవర్గంలో పేదలకు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో వైసీపీ నాయకులకు దరఖాస్తు చేసుకుంటే డ్రైన్ల, కాలువల వెంబడి పడవేసేవారని ఆ పార్టీ నాయకుడు దరఖాస్తు చేసుకుంటేనే దిక్కు లేదన్నారు. ఒకేరోజు 78 మందికి 27 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి రామానాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లబుచ్చారు.

## పేద ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం

●వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందన్న ఎమ్మెల్యే గోరంట్ల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): పేద ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ధవలేశ్వరం గ్రామానికి చెందిన కనకనాల కళ్యాణ చక్రవర్తికి 6,36,570 రూపాయలు, కాతేరు గ్రామానికి చెందిన చిల్లి ఆశిష్‌కు 5,00,000 రూపాయలు, సాటిలైట్ సిటీ సి.బ్లాక్ చెందిన కోణాటి లలితకు 1,52,779 రూపాయలు, కాతేరు గ్రామానికి చెందిన పిట్ట సత్యనారాయణకు 84,928 రూపాయలు, వేమగిరి గ్రామానికి చెందిన యాళ్ల అచ్యుతరామయ్యకు 79,211 రూపాయలు హుకుంపేట గ్రామానికి చెందిన సలగళ్ల వెంకటరావుకు 75,000 రూపాయలు మరియు ధవలేశ్వరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కార్యకర్త గోరంట్ల రాజు కుటుంబానికి 2,00,000 లక్షల రూపాయలు మొత్తం కలిపి 17,28,488 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సహృదయంతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వర్తించని అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్ని వాసుదేవ్, రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి, నున్న కృష్ణ, పందూరి అప్పారావు, మట్ట శ్రీను, బొప్పన నాగేశ్వరరావు, ముమ్మిడి దేవీ నాగేశ్వరరావు, బొప్పన శ్రీను, బైరెత్తి సరోజినీ, పల్లా రామస్వామి, దొడ్డి బాబ్జి, ఎమ్మెస్సార్ శ్రీను, కొడమంచిలి సూర్య, నాళ్ళ రమేష్, దంగేటి శ్రావణ్, బిక్కిన వెంకటేష్, దాక్షరపు వాసు, ఎల్లపు పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నచ్చిన సమయంలో రేషన్ బియ్యం తీసుకోవచ్చు

●రేషన్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రజలకు అనుకూలమైన సమయంలో రేషన్ బియ్యం తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. సోమవారం సిటీలోని రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. తొలుత 11వ వార్డులో అడబాల రాజా రేషన్ దుకాణంలో ప్రజలకు కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కురగంటి సతీష్, జామి సత్యనారాయణ, ఆర్డీవో కృష్ణ నాయక్, అర్బన్ తహశీల్దార్ లతో కలిసి బియ్యం పంపిణీ ప్రారంభించి అనంతరం ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ... గతంలో ఎండియూ వాసనాల ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ పేరుతో వైసీపీ నాయకులు రైస్ మాఫియాకు తెరలేపారని దానికి అడ్డుకట్ట వేసేందుకే ప్రజల కోరిక మేరకుకూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాలు తిరిగి పునరుద్ధరించి ప్రతినెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ దుకాణాల్లో రేషన్ బియ్యం ఇస్తారని ఆయన తెలిపారు. ప్రజలు తమకు అనువైన వేళల్లో వెళ్ళి తెచ్చుకోవచ్చని, గతంలో మాదిరి ఎండియూ వాహనం ఎప్పుడు వస్తుందా అని పనులు మానుకుని ఇళ్ళవద్ద వేచి ఉండనవసరం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. అప్పుడు ఎండియూ వాహనం వచ్చినా సర్వర్ పని చేయడం లేదని రేషన్ ఇవ్వకుండా వెళ్ళి పోయేవారని ఆయన ఆరోపించారు. ఎండీయూ వాహనాల పేరుతో వైసీపీ రైస్ మాఫియా బియ్యం పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఆ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల కోరిక ప్రకారం మళ్ళీ రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీ చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు 5వ తేదీలోగా ఇంటికి వెళ్ళి రేషన్ అందచేస్తారని అన్నారు. వైసీపీ వారిలా హామీలు ఇవ్వబోమని, గతంలో సన్నబియ్యం ఇస్తానన్న సన్నాసి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు రేషన్ దుకాణాల్లో సర్వర్ పని చేయకపోయినా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి ఫోటో తీసుకుని రేషన్ ఇచ్చి పంపిస్తారని తర్వాత దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తారని ఆయన చెప్పారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు జరగకుండా ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారుల నిఘా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎవరి పొట్ట కొట్టదని, ఎండీయూ ఆపరేటర్ల వినతిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పరిశీలించి ఏ నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తారని ఆయన అన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా మళ్ళీ రేషన్ దుకాణాలు పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన 1వ వార్డు లాలా చెరువు రేషన్ షాపు నెం.69, 46వ వార్డు రామదాసు పేట 62 నెం.రేషన్ డిపో, 36వ వార్డు తుమ్మలావ 24వ నెం.షాపు, 13వ వార్డు అంబేద్కర్ నగర్ షాప్ నెం.90 లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ దుకాణాలను ప్రారంభించి రేషన్ పంపిణీ చేశారు.

## అపరిష్కృత సమస్యలపై యాక్షన్ ప్లాన్ : తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నగరంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అపరిష్కృత సమస్యలపై వెంటనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు. మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఇంజినీరింగ్ ఈఈ, డీఈఈ, ఏఈలతో ఎమ్మెల్యే నసీర్ చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుంటూరు నగరంలో ఎన్నో ఏళ్లుగా కొన్ని పనులు ముందుకు కదలడం లేదని, వాటిపై ప్రత్యేకమైన దృష్టి సారించాలని సూచించారు. నగరంలో ఐలాండ్‌ను సుందరీకరణ చేపట్టి, గ్రీనరీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇది నగరానికే బ్యూటిఫికేషన్ తెచ్చేలా ఉండాలన్నారు. పార్కుల్లో పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు, చుట్టూ ప్రహరీ, గ్రీనరీపై దృష్టి సారించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న యూపీహెచ్ సీ ఏర్పాటుకు స్థల సేకరణ చేపట్టాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో యోగా, జిమ్ కేంద్రాలకు సెంటర్లను గుర్తించాలని సూచించారు. దీంతోపాటు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గుంటూరు నగరంలో అన్ని ప్రాంతాల్లో గ్రీనరీ ఉండాలని, ప్రజలకు ఆరోగ్యంతోపాటు ఆహ్లాదాన్ని అందించాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం పది నెలల కాలంలోనే యుద్ధప్రాతిపదిక సీసీ డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు సైతం నాణ్యతగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మంచినీటి సరఫరా వ్యవస్థలో లోపాలను గుర్తించి సరి చేయాలన్నారు. శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణం ప్రారంభమైన నేపథ్యంలో సమగ్ర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో నగరంలో అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేశారని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి కాలనీలోనూ గుంతల రోడ్లు, మురుగుల కాలువలు, సౌకర్యాలలేమి కనిపించాయని తెలిపారు. గుంటూరు నగరాభివృద్ధికి నూతన ప్రతిపాదనలతో సిద్ధంగా ఉండాలని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని అభివృద్ధి పనులను సమాన స్థాయిలో చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ ఈఈలు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... ఐదుగురు మృతి



రంగంపేట (చైతన్యరథం): తూర్పుగోదారి జిల్లా రంగంపేట మండలం వడిసలేరులో ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు వ్యక్తులు స్పాట్లోనే మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ఆస్పత్రికి తరలించారు. ఉప్పాడ బీచ్ నుంచి కాకినాడ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రమాదాన్ని పరిశీలించారు. ట్యాంకర్‌ను, కారును పక్కకు తీశారు. ఐదుగురు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు. ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలను స్థానికుల అడిగి తెలుసుకున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు పలు సూచనలు చేశారు. "వాహనాలు అతివేగంగా నడుపొద్దు. మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దు. కారులో ప్రయాణికులు, డ్రైవర్ తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. డ్రైవింగ్ చేసే సమయంలో కుటుంబ సభ్యులను దృష్టి ఉంచుకోవాలి" అని వాహనదారులకు సూచించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం... గుడివాడలో 7 వేల మందితో యోగా

●కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే

●ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలు వేయించిన యోగా శిక్షకులు



గుడివాడ (చైతన్యరథం): ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేసి పేర్కొన్నారు. యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో లారీ, ఆటో డ్రైవర్ల అసోసియేషన్, బ్యాంకర్లు, సహకార సంస్థలు, యోగా ఔత్సాహికులు అనే ఇతివృత్తంతో 7 వేల మందితో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రజలు మైదానంలో ఆసనాలు వేసేందుకు వీలుగా పచ్చని తివాచీలను ఏర్పాటు చేశారు. స్టేడియం వేదిక నుండి యోగా శిక్షకులు పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని చూపుతూ ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం వారి చేత యోగాసనాలు వేయించి యోగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసి వారికి అల్పాహారం, రాగి జావా, తాగునీరు అందించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి రాష్ట్ర ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజెప్పి, యోగాను వారి జీవనశైలిలో భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, ఆ రోజున విశాఖపట్నం బీచ్ ఒడ్డున రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మందితో నిర్వహిస్తుందన్నారు. ఆ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి పాల్గొంటారని, అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేస్తోందన్నారు. గత సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు నుంచి మచిలీపట్నంలో యోగ సాధన చేయటం ప్రారంభించానని, నేటి వరకు దానిని క్రమం తప్పకుండా కొనసాగిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందించుకున్నానన్నారు.

గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ... భారతదేశంలో పుట్టిన అత్యంత పురాతనమైన యోగ మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప వరం అని, ప్రతిరోజు కొద్దిపాటి సమయాన్ని కేటాయించి యోగాను మన జీవన శైలిలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యోగాను ప్రపంచానికి పరిచయం చేసి గొప్ప మేలు చేశారన్నారు. యోగాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి 2014 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో ప్రతిరోజు జరుగుతున్న యోగా శిక్షణ తరగతులపై విస్తృత ప్రచారం కల్పించాలని స్టేడియం కమిటీ సభ్యులకు ఆయన సూచించారు. తాను కూడా ఇక నుండి వారంలో మూడు రోజులు తప్పనిసరిగా యోగా తరగతులకు హాజరయ్యే విధంగా ప్రణాళిక చేసుకుంటానని, ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో చివరిగా, ఇటీవల ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి నృత్య ప్రదర్శన ఇచ్చిన గుడివాడలోని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన చిన్నారి గోపుశెట్టి సిరి వేదికపై పలు యోగాసనాలు వేసి ప్రజలను అబ్బురపరిచారు. అనంతరం యోగా శిక్షకులు, చిన్నారిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ శాలువాతో సత్కరించి అభినందించారు.

# జగన్ చేయాల్సింది పశ్చాత్తాప, ప్రాయశ్చిత్త, సంతాప దినాలు

● గతేడాది జూన్ 4న ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): "జూన్ 4వ తేదీన జగన్ ఎందుకు వెన్నుపోటు దినానికి పిలుపునిచ్చాడో చెప్పాలి. తనను, తన పార్టీని దారుణంగా ఓడించి, 11 సీట్లకు పరిమితం చేసి ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారన్నది జగన్ ఉద్దేశమా? ప్రజాస్వామ్యంలో ప్రజల్ని గౌరవించని, వారి అభిప్రాయాలు.. ఆలోచనలకు విలువ ఇవ్వని ఏకైక రాజకీయ నాయకుడిగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు." అని మాజీ మంత్రి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. నిర్మాణాత్మక సూచనలు, వివరణాత్మక చర్యలతో రాష్ట్రాభివృద్ధికి సహకరిద్దాం.. పాలకపక్షానికి మంచి సూచనలు, సలహాలు ఇద్దామనే కనీస ఆలోచన కూడా జగన్‌కు లేకపోవడం విచారకరం. వ్యక్తిగత అజెండా... స్వప్రయోజనాలే లక్ష్యంగా జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేయడానికి పాకులాడుతున్నాడు. కూటమిప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు కన్నతల్లి.. చెల్లి సంతోషాన్ని జీర్ణించుకోలేని జగన్.. ప్రజల ఆనందాన్ని సహిస్తాడా? జగన్ ఏ విషయంలోనూ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచన చేయడం లేదు.. చర్లపల్లి జైల్లోని మాజీ ఖైదీలానే ఆలోచిస్తున్నాడు. జగన్ చేయాల్సింది వెన్నుపోటు దినం కాదు... పశ్చాత్తాప.. ప్రాయశ్చిత్త... సంతాప దినాలు. తన దుర్మార్గపాలనతో సర్వం కోల్పోయిన ప్రజలకు క్షమాపణ చెబుతూ ఒక ఏడాది ప్రాయశ్చిత్త దినాలు చేయాలి. తన ధనదాహానికి, దోపిడీకి బలైన లక్షల కుటుంబాలకు సంఘీభావంగా మరో ఏడాది పశ్చాత్తాప దినాలు పాటించాలి. తన కల్తీ మద్యానికి, నిర్లక్ష్యపాలనకు అన్యాయంగా బలైనవారి ఆత్మశాంతికోసం ఇంకో సంవత్సరం సంతాప దినాలు చేపట్టాలి. చేసిన తప్పులు,మోసాలు ఒప్పుకొంటూ, మూడేళ్లపాటు ప్రజల్లో తిరిగి, 2029 ఎన్నికల నాటికి ప్రజలను ప్రాధేయపడితే జగన్ పాపాల్లో కొన్నైనా పరిహారమవుతాయి. కూటమి ప్రభుత్వ ప్రజారంజక పాలనపై అక్కసుతో జగన్ తనకు తానే వెన్నుపోటు పొడుచుకుంటున్నాడు. పదవి కోసం తండ్రికి వెన్నుపోటు... ఎన్నికల్లో గెలుపుకోసం బాబాయ్‌కి గొడ్డలిపోటు... సానుభూతి కోసం తనకు తాను చేయించుకున్న కోడికత్తి గాటు.. గులకరాయిగీటు ఇవే జగన్ రాజకీయానికి మూలస్తంభాలు." అని ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

# వైసీపీ ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచింది: కొమ్మాలపాటి శ్రీధర్



పెదకూరపాడు (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను వెన్నుపోటు పొడిచి ఘోరంగా ఓడిపోయిందని ఆ సంగతిని మరచి, ఈనెల 4న ప్రజా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ వెన్నుపోటు దినంగా నిరసన తెలుపుతామని చెప్పడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. నరసరావుపేటలోని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశాన్ని కొమ్మాలపాటి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... పేదల పింఛను పెంచడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఐదేళ్ల గడువు పట్టిందని, రాష్ట్రాన్ని ఆర్థిక, అభివృద్ధిని విధ్వంసకర దుస్థితిలోకి చేర్చిన ఘనత వారిదేనని అన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారన్నారు.

# తిరువూరు నగర పంచాయతీని అభివృద్ధి దిశగా నడిపిస్తాం : కేశినేని శివనాథ్

●ప్రశాంతంగా ముగిసిన తిరువూరు నగర పంచాయతీ చైర్మన్ ఎన్నిక

●చైర్ పర్సన్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని, ఎమ్మెల్యే కొలికపూడి



తిరువూరు (చైతన్యరథం): గత నాలుగేళ్లుగా నగర పంచాయతీలో అభివృద్ధి జరగకుండా వైసీపీ నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించింది. తక్షణం తిరువూరు పంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు మొదలు పెట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తిరువూరు నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన చైర్మన్ ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. తెలుగుదేశం పార్టీ బలపరిచిన 1వ వార్డు కౌన్సిలర్ కె.నిర్మలకు ఎమ్మెల్యే ఓటుతో పది మంది కౌన్సిలర్లు మద్దుతు పలికారు. దీంతో కె.నిర్మల నగర పంచాయతీ చైర్ పర్సన్‌గా ఎన్నిక కావటం జరిగింది. ఈ సందర్భంగా నగర పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌కు ఎన్డీయే కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కె.నిర్మలకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నగర పంచాయతీ అభివృద్ధి కాంకిస్తూ టీడీపీలో చేరిన కౌన్సిలర్లను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు.

ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఈ ఎన్నికకు ముఖ్య కారణం గత నాలుగేళ్లుగా నగర పంచాయతీలో కౌన్సిలర్లు ఎలాంటి అభివృద్ధి చూడకపోవటమన్నారు. వైసీపీ ప్రభుత్వం తిరువూరు అభివృద్ధి పై నిర్లక్ష్య దోరణి వహించిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరటం జరిగిందన్నారు.

# సంఘ విద్రోహ శక్తులకు అధ్యక్షుడు జగన్‌రెడ్డీ

●క్రిమినల్స్, గంజాయి గ్యాంగ్‌కు వైసీపీ మద్దతు

●తెనాలి ఘటనపై రాష్ట్ర ప్రజలు హర్షం... గంజాయి బ్యాచ్‌కి జగన్ వత్తాసు

● మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): రౌడీ షీటర్లు, గంజాయి మాఫియా, హత్య కేసు నిందితులకు మద్దతుగా... ఒక పోలీస్ కానిస్టేబుల్‌పై హత్యాయత్నం చేసిన క్రిమినల్స్‌ను పరామర్శించడానికి మంగళవారం తెనాలిలో వెళ్తున్న జగన్... నువ్వు ప్రతిపక్ష పార్టీకి అధ్యక్షుడివా? ఈ సంఘ విద్రోహులకు అధ్యక్షుడివా? అంటే ఎస్... నేను సంఘ విద్రోహులకే బాస్‌ని అని తనకు తానుగా ప్రకటించినట్లుగా ఉందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంజాయి గ్యాంగ్, బ్లేడ్ బ్యాచ్, ఆడబిడ్డలను వేధించే వారికే జగన్ వత్తాసు పలకడం చూస్తుంటే ఆయనలో ఎంతటి సైకో దాగి ఉన్నాడో అర్థం చేసుకోవచ్చునన్నారు. "ఇటీవల తెనాలిలో కానిస్టేబుల్ చిరంజీవిపై దాడి చేసిన గంజాయి గ్యాంగ్ ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చేందుకు తెనాలి టూ టౌన్ సీఐ నడిరోడ్డుపై గంజాయి గ్యాంగ్‌కు బుద్ధి చెప్పిన వైనాన్ని రాష్ట్ర ప్రజలంతా స్వాగతిస్తుంటే... సైకో జగన్ మాత్రం గంజాయి బ్యాచ్‌ను సమర్థిస్తూ పరామర్శకు బయలుదేరడం నీచమైన చర్య. జగన్ పరామర్శించనున్న చెబ్రోలు జాన్ విక్టర్ అనే వ్యక్తిపై ఇప్పటికే పలు కేసులతో పాటు రౌడీషీట్ ఉంది. అలాంటి వ్యక్తులను పరామర్శించనున్న జగన్... నీతి, న్యాయం, నైతిక విలువలు గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. రౌడీలు, గూండాలు, దోపిడీదారులను వెంటేసుకుని తిరిగే జగన్‌ను చూసి పిల్ల సైకోలు మరింత రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారు. మొన్నటికి మొన్న మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో చిన్నపిల్లోడి సైకిల్ తీసుకుని భీభత్సం సృష్టించారు. ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకుల తీరులో ఏమాత్రం మార్పురాలేదు. మద్యం స్కాంలో జగన్ జైలుకు పోవడం ఖాయం, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ ముఠా ధర్నాల డ్రామా ఆడుతున్నారు. ప్రశాంతమైన రాష్ట్రంలో అలజడి సృష్టించాలనే ప్రయత్నం చేస్తున్నాడు. జూన్ 4న 'వెన్నుపోటు దినం' పాటించాలని జగన్ ముఠా నిర్ణయించింది. తమ దుష్ట లక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి.. చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం, చెప్పించడం జగన్ నైజంగా ఉంది. నవరత్నాల్ని నవమోసాలు చేశారు. మాటల్లో పేదల పట్ల కపట ప్రేమ ఒలకబోస్తూ ఆచరణలో పేదలను జగన్ నిరుపేదలుగా దిగజార్చారు. వైసీపీ మేనిఫెస్టో హామీల్లో 85% ఎగనామం పెట్టారు. ఇలా పేదలకు వెన్నుపోటు పొడిచిన మోసకారి జగన్." అని మోహనకృష్ణ నిప్పులు చెరిగారు.

# వెంగమాంబ ఆలయాభివృద్ధికి సహకరిస్తా

## టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే సురేష్, ఆలయ ధర్మకర్త వెంకటేశ్వర్లు ఆహ్వానం

హైదరాబాద్, (చైతన్యరథం): వెంగమాంబ ఆలయాభివృద్ధికి తనవంతు సహకరిస్తానని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



వెల్లడించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, శ్రీ వెంగమాంబ ఆలయ ధర్మకర్త పచ్చవ వెంకటేశ్వర్లు నాయుడు, ఈనెల 15 నుండి జరిగే టీటీడీ చైర్మన్ నాయుడును ఆహ్వానించారు. శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. అదేవిధంగా శ్రీ వెంగమాంబ ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆహ్వానం మేరకు ఈనెల 18వ తేదీన అమ్మవారిని దర్శించుకుంటానని ఈ సందర్భంగా వెల్లడించారు. అమ్మవారి ఆలయానికి అన్ని విధాల సహకరిస్తానని నాయుడు తెలిపారు. హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడుకు ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లంపాటి గురవయ్య నాయుడు, బాబురావు తదితరులు ఉన్నారు.

# కరోనాలో రేషన్ బియ్యాన్ని బీరు ఫ్యాక్టరీలకు అమ్మేశారు

## కొత్త రేషన్‌పంపిణీపై వైసీపీ విమర్శలపై విరచుకుపడ్డ ఎమ్మెల్యే నాని

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీలో రేషన్ బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీకి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దివ్యాంగులకు వారి ఇంటికి వెళ్లి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో మొబైల్ డెలివరీ యూనిట్ ద్వారా సరుకుల పంపిణీ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ఇకపై ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఆయా రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉంటాయి. ఈ 15 రోజుల పాటు ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో వెళ్లి సరుకులు తీసుకోవచ్చున్నారు.



ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ సరుకులు ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూపులకు స్వస్తి పలికి ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ రేషన్ సరుకుల విధానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి రేషన్ షాపుల వద్దనే పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### కరోనాలోనూ రేషన్ పంపిణీలో వైసీపీ అక్రమాలు

కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్రం, రాష్ట్రం ప్రభుత్వాలు కలిసి నెలకు రెండు విడుదలగా రేషన్ అందించాయి. అయితే, వైసీపి ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన బియ్యం తమవేనని చెప్పి, రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన బియ్యాన్ని బీరు ఫ్యాక్టరీలకు అమ్మి సొమ్ము చేసుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం నిష్పక్షపాతంగా రేషన్ పంపిణీ జరుగుతుంటే, వైసీపీ నాయకులు వివాదాలు సృష్టించడం సరికాదన్నారు. రేషన్ పంపిణీలో అధికారులు నిరంతర పర్యవేక్షణ అవసరమని ఎమ్మెల్యే సూచించారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు అందాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని రేషన్ డీలర్లను ఎమ్మెల్యే హెచ్చరించారు. లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందించాలని ఆదేశించారు. రేషన్ షాపులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు ఇతరులు పాల్గొన్నారు.



# విద్యాలయాలు జ్ఞానం పంచే సరస్వతీ నిలయాలు కావాలి

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): విద్యను వ్యాపారంగా కాక, సేవాదృక్పథంతో చూడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. కొడవలూరు మండలం రాజుపాళెం సమీపంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాళెంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల ప్రారంభం కావడం ఈ ప్రాంత విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా వుంటుందన్నారు. విద్య అనేది మనిషి జీవితాన్ని మార్చగల అత్యంత శక్తివంతమైన సాధనమమన్నారు. ఈ జూనియర్ కళాశాల ద్వారా రాజుపాళెం పరిసర ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. విద్యార్థులను పాఠ్య పుస్తకాలకే పరిమితం చేసి చదువుకునే యంత్రాల్లా కాకుండా క్రీడా నైపుణ్యాలలో శిక్షణ యిచ్చి వారి ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీవన జ్యోతి జూనియర్ కళాశాల సిబ్బందితో పాటు టీడీపీ నాయకులు బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజును చేయడమే లక్ష్యం

## ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు

నెల్లూరు, (చైతన్యరథం): ఆంధ్ర రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మాలేపాటి సుబ్బానాయుడు తన కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఉద్యోగస్తులను పరిచయం చేసుకొని, ఆగ్రో ఇండస్ట్రీస్‌లో ఉన్న లోటు పాట్లను తెలుసుకున్నారు. సమష్టిగా పనిచేసి ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌ను ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లాలని తెలిపారు. రైతును రాజును చేయడమే తమ లక్ష్యం అన్నారు. ఆ దిశలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఎవరి వంతువారు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# కొడవలూరులో కడతేరిన వైసీపీ

## సంక్షేమాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం, వేమిరెడ్డి దంపతుల సమక్షంలో 1500 మంది టీడీపీలో చేరిక,

కొడవలూరు, (చైతన్యరథం): ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పేదల గడప దాకా చేర్చే బాధ్యత తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలదేనని వేమిరెడ్డి దంపతులు అన్నారు. బెల్లం వెంకయ్య నాయుడు ఆధ్వర్యంలో 1500కి పైగా వైసీపీ నాయకులు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొడవలూరు మండలం కమ్మపాళెం చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. వైసీపీ నాయకులు బెల్లం వెంకయ్య నాయుడు, గరిక మస్తానయ్య,ధర్మారెడ్డి పాళెం ఎంపీటీసీ ఉరుటూరు శేషమ్మ, కమ్మపాళెం సర్పంచ్ చౌటూరు లక్ష్మయ్య, రెడ్డిపాళెం కు చెందిన వైసీపీ నాయకులు నీలకంఠం శ్రీధర్ రెడ్డి, కమ్మపాళెం ఎంపీటీసీ పీరం అరుణకుమారి, రామన్నపాలెం సర్పంచ్ కాకి శ్రీనివాసులు తదితర నాయకులకు వేమిరెడ్డి దంపతులు తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మంచోళ్ళు వైసీపీలో ఉండలేరన్నారు. దైవ నిర్ణయం మేరకే తాను తెలుగుదేశం పార్టీలో చేరానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన అభివృద్ధికి మారు పేరుగా అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అభివృద్ధి చేయగల సమర్ధత చంద్రబాబు నాయుడుకే వుందన్నారు. చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు ఆకర్షితులై రాష్ట వ్యాప్తంగా ప్రజలు టీడీపీ వైపు చూస్తున్నారన్నారు. పాత కొత్త నాయకుల మధ్య సమస్యలేమైనా ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులకు హితవు పలికారు. అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు సంక్షేమ విధానాలకు ఆకర్షితులై వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన నాయకులకు ధన్యవాదాలు తెలియచేశారు. ప్రజలు ప్రభుత్వానికి మధ్య నాయకులు వారధిగా వుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తన పట్ల నమ్మకం వుంచి తన వెంట రాజకీయ ప్రయాణం చేస్తున్న నాయకులకు అండగా వుంటానన్నారు. గతంలో కోవూరులో కేవలం నలుగురు మాత్రమే అధికారం చెలాయించారని తన హయాంలో ప్రతి గ్రామ నాయకుడు నేరుగా అధికారుల వద్దకు వెళ్లి పనులు చేయించుకునే స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలతో మమేకమై పని చేసే నాయకులకు తాను అండగా వుంటానన్నారు. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు నినాదంలో నాయకులు భాగస్వాములు కావాలని కోరారు. సహజ వనరులు, ఇఫ్కో, మిధాని లాంటి పారిశ్రామిక సంస్థలున్న కొడవలూరు మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి టీడీపీలో చేరిన బెల్లం కొండయ్య మాట్లాడుతూ తాను ఎన్నికలలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సహకరించక తప్పు చేశానని తనను క్షమించాలని కోరారు. తన జీవితాంతం ప్రజలకు నిస్వార్ధ సేవ చేస్తున్న వేమిరెడ్డి అడుగు జాడల్లో నడుస్తానన్నారు. టిడిపిలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అభివృద్ధి విధానాలు, వేమిరెడ్డి దంపతుల నిస్వార్ధ సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై టీడీపీలో చేరుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టీడీపీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, బుచ్చిరెడ్డి పాళెం టీడీపీ అర్బన్, రూరల్ టీడీపీ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసరావు, బెజవాడ జగదీష్, విడవలూరు టిడిపి మండల అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు శేఖర్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, మోర్ల మురళి తదితరులు పాల్గొన్నారు.





జోన్-5 (నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప)

చైతన్యరథం

# చైతన్యమూర్తి.. ఉద్యమ స్ఫూర్తి వడ్డే ఓబన్న

## ఓబన్న విగ్రహావిష్కరణ సభలో పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): తొలితరం స్వాతంత్ర సమరయోధుడు రేనాటి వడ్డే ఓబన్న అంటే ఒక వ్యక్తి కాదని.. ఆయన ఒక సైన్యం, ఒక తిరుగుబాటు, ఒక యుద్ధం, ఒక స్నేహం, ఒక నాయకత్వం అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం సమీపంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజినప్ప, టీడీపీ వడ్డెర సాధికారసమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి, వడ్డెర కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పరిటాల శ్రీరామ్ కు వడ్డెర్లు ఘన స్వాగతం పలికారు. విగ్రహావిష్కరణ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంజనీరింగ్ నైపుణ్యంతో నిర్మాణాలు జరుగుతున్నాయని.. కానీ ఆ రోజుల్లో ఎలాంటి చదువు లేకుండా నగరాల్ని నిర్మించిన ప్రావీణులు వడ్డెర్లు అని కొనియాడారు. అంతటి నైపుణ్యం ఉన్న వడ్డెర్లు నేటికీ వెనుకబడి ఉన్నారన్నారు. అయితే ఈ సామాజిక వర్గం నుండి కూడా చాలా మంది ఉన్నత శిఖరాలకు వెళ్లారని.. అలాంటి వారు సాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఒక వడ్డెర అని.. ఆయన నాయకత్వంలో పని చేయటం పట్ల గర్వపడుతున్నామన్నారు. వడ్డెర్లలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉందని.. వారి హక్కుల సాధన కోసం వేసే ప్రతి అడుగులో పరిటాల కుటుంబం ఉంటుందన్నారు. తాము గ్రామంలో సోదరులు, బంధువుల్లా కలిసి ఉన్న రోజులు మర్చిపోలేదన్నారు. ఎంతో కష్టమైన రాళ్లు కొట్టే వృత్తిలో చాలా మంది ప్రమాదవశాత్తు చనిపోతుంటారని, అలాంటి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా వచ్చేలా కృషి చేస్తామన్నారు. అటవీ ప్రాంతంలో రాళ్లు కొట్టేందుకు అనుమతులు లేక రైడ్స్ జరుగుతుంటాయని.. ఇలాంటి అనేక సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, గత టీడీపీ ప్రభుత్వంలో కుల వృత్తుల వారికి పని ముట్లు ఇచ్చారని.. ఇప్పుడు కూడా అవి వచ్చేలా ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు. వడ్డెర్ల కోసం ఎంత దూరమైనా నడిచేందుకు నేను సిద్ధంగా ఉంటానని శ్రీరామ్ స్పష్టం చేశారు.







# దొంగ నాటకాల జగన్

## మాజీ సీఎంపై ధ్వజమెత్తిన జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, (చైతన్యరథం): దేవగుడి స్వగ్రామంలో భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కుంభకోణాల నుంచి ప్రజాదృష్టి మళ్లించడానికి జగన్ ముఠా ధర్నాల డ్రామా ఆడుతోందని జగన్ ప్రభుత్వంలో తొలి ఏడాదిలోనే పది హామీలు కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టిందన్నారు. కాంగ్రెస్‌ను అడ్డు పెట్టుకొని లక్షల కోట్లు దోచుకున్నాడన్నారు. అదే పార్టీకి వెన్నుపోటు పొడిచిన జగన్, శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడన్నారు. జగన్ ఇంటా అరాచకాలేనన్నారు. ఆస్తి కోసం తల్లిని, చెల్లిని గెంటివేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడు. మద్యపాన నిషేధం పై మాట తప్పి మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచాడు. అన్నా కాంటీలను రద్దుచేసి పేదలకు కార్మికులకు వెన్నుపోటు పొడిచాడు, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ సబ్ ప్లాన్ నిధులకు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు, తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి రాగానే మొదటి నెలలోనే 4000 పెన్షన్ పెంచి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామన్నారు. అధికారం రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేశాం, ఇప్పటికి 1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ రోడ్లు బాగు చేశాం. 203 అన్న క్యాంటీన్లో తెరిచాం. చెత్త పనులు రద్దు చేశాం. నాయి బ్రాహ్మణుల వేతనాలకు 25000 పెంచాం. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశం. పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించాం, స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70 శాతంహామీలు అమలు చేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్‌కు ఎమ్మెల్యే ఎమ్మెస్ అభినందనలు

మడకశిర, (చైతన్యరథం): రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన మాజీమంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్‌ను కలిసి అభినందనలు తెలియజేసినట్లు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. దళిత నాయకుడిగా తెలుగుదేశంపార్టీకి విశేష సేవలు అందించిన జవహర్‌కు తెలుగుదేశంపార్టీ అత్యున్నత స్థానాన్ని కట్టబెట్టి దళితులపై ఉన్న అభిమానాన్ని ఎప్పటికప్పుడు నిలబెడుతూనే ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. విజయవాడలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలోని ఎస్సీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్‌గా జవహర్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా జవహర్ దళితులకు విశేషమైన సేవలు అందించాలని కోరానన్నారు. రానున్న కాలంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని, భావి దళిత యువతకు స్ఫూర్తిగా నిలవాలని కాంక్షించారు.



# వెన్నుపోటుకు, గొడ్డలివేటుకూ పేటెంట్‌దారుడు జగన్‌రెడ్డి



**కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా**

**తొలి ఏడాదిలో పదిశాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం**

**ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన కూటమి**

**ఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిన జగన్ సర్కార్**

కర్నూలు, (చైతన్యరథం):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సోమవారం ఒక ప్రకటనలో మాజీ సీఎం జగన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బైరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ను హత్య చేసి ఆ మైన్‌ను కబ్జా చేశాడన్నారు. అతని వారసుడిగా జగన్ కాంగ్రెస్ పార్టీని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపాను కబ్జా చేసి పార్టీ వ్యవస్థాపకుడు శివకుమార్‌ను వెన్నుపోటు పొడిచాడన్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడన్నారు. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడన్నారు. మెగా డీఎస్సీ హామీ పై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడన్నారు. అన్నక్యాంటీన్లు రద్దు చేసి నిరుపేదలు, కార్మికులకు వెన్నుపోటు పొడిచాడన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడని మంత్రి ఫరూక్ వెల్లడించారు. కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ.4 వేలు పింఛన్ పెంచి అమలు చేశామన్నారు. నెలకు రూ.2720 కోట్లు, ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, మొదటి సంతకంతో మాట నిలబెట్టుకున్నామన్నారు. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు కోటి సిలిండర్లు ఇచ్చామన్నారు. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టామని, ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కిలోమీటర్ల మేరకు రోడ్లు బాగుచేశామన్నారు. మళ్లీ వర్షాలు వచ్చాయని దీనితో దెబ్బతిన్న రోడ్లను బాగుచేస్తామని. ఇది నిరంతరం ప్రక్రియ అని వెల్లడించారు. గత ప్రభుత్వం మాదిరిగా గాలికి వదలేసే ప్రసక్తి లేదన్నారు. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామన్నారు. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామన్నారు. 203 అన్న క్యాంటీన్లు తెరిచామని, 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నామన్నామని వివరించారు. చెత్త పన్ను రద్దు చేశామన్నారు. గత ప్రభుత్వం పన్ను వేసి, 83 లక్షల టన్నుల చెత్త తీయకుండా ప్రజల ప్రాణాలను గాలికొదిలేసిందన్నారు. ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామన్నారు. కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయించామన్నారు. రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని, 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించామని చెప్పారు. 2025-26 బడ్జెట్‌లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని. నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేసి, పవర్ లూమ్సకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గీత కార్మికులకు పది శాతం మద్యం షాపుల కేటాయించామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. సంక్షేమం-అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అన్నారు. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలని మంత్రి ఫరూక్ పలుపునిచ్చారు.

# అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

## - కేంద్రమంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ: అమెరికా, భారత్ మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటన తరువాత మొదలైన చర్చలు సంతృప్తికరంగానే జరుగుతున్నాయన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన భేటీలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు.

ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో ఆ దేశ అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు.

ఫ్రాన్స్ నుంచి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో గోయల్ ఈ విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్‌– భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామంటూ, ఈ విషయాన్ని ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి భారత్ తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది.

# ఈశాన్యంలో వర్ష బీభత్సం

- మిలటరీ క్యాంప్‌పై పడిన కొండచెరియలు
- ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి
- మరో ఆరుగురు గల్లంతు



గ్యాంగ్‌టక్: ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. తాజాగా సిక్కింలోని చటేన్ అనే ప్రదేశంలో మిలటరీ క్యాంప్‌పై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ముగ్గురు భద్రతా సిబ్బంది మరణించగా.. మరో ఆరుగురి ఆచూకీ గల్లంతైంది. ఈ విషయాన్ని రక్షణశాఖ అధికారులు సోమవారం ధ్రువీకరించారు. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీ వర్షం కారణంగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది. ముగ్గురి మృతదేహాలను దళాలు గుర్తించాయి. మరో నలుగురు ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఇక ఆచూకీ గల్లంతైన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయని అధికారులు తెలిపారు.

ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని పేర్కొంది. దీంతో పాటు ఉరుములు, పిడుగులు పడొ చ్చని హెచ్చరించింది. అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాల్యాండ్, మేఘాలయలో అతి భారీ వర్షాలు పడొచ్చని వెల్లడించింది. పశ్చిమబెంగాల్, సిక్కిం, ఉత్తరాఖండ్ లోనూ భారీవర్షాలు పడతాయని తెలిపింది. ఇక జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఉత్తర్ ప్రదేశ్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ముఖ్యంగా నైరుతి రుతుపవనాలు తొందరగా రావడం, బంగ్లాదేశ్, మేఘాలయాపై అల్పపీడనం ఏర్పడటం వంటి కారణాలతో ఈశాన్య రాష్ట్రాల్లో అతిభారీ వర్షాలు పడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

అస్సాంలో 7 ప్రధాన నదులు ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. 20కి పైగా జిల్లాల్లో వరద జలాలతో సుమారు 4 లక్షల మంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. గువాహటిలో శనివారం 24 గంటల్లోనే 11 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. గత 67 ఏళ్లలో మే నెలలో ఒక్కరోజులో నమోదైన అత్యధిక వర్షపాతం ఇదే కావడం గమనార్హం. ఇక త్రిపుర రాజధాని అగర్తలలో ఎడతెగని వర్షంతో ఓ వ్యక్తి మ్యాన్‌హోల్‌లోపడి చనిపోయాడు. మూడు గంటల వ్యవధిలోనే 20సెం.మీ.ల రికార్డు వర్షపాతం నమోదైనట్లు అధికారులు ఆదివారం తెలిపారు.

# ఉగ్రవాదుల స్వర్గధామంగా పాక్

## - లండన్‌లో ఎంపీ ప్రియాంక చతుర్వేది



లండన్: ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం విమ్ముతున్న పాకిస్థాన్‌ను ఎండగట్టేందుకు భారత అఖిలపక్ష బృందాలు విదేశాలకు వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలోని అఖిల పక్ష బృందం బ్రిటన్ రాజధాని లండన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా బృందంలో సభ్యురాలైన శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది పాక్ తీరుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధి బాటలో సాగుతున్న భారత్ జీ–20 సదస్సుకు ఆతిథ్యమిస్తే పోరుగుదేశం పాకిస్థాన్ మాత్రం టీ 20కి అంటే. టాప్ 20 ఉగ్రవాదులకు ఆతిథ్యమిస్తోందని ఎద్దేవా చేశారు.

2001 సెప్టెంబర్ 11న అమెరికాలో జరిగిన ఉగ్రదాడుల వెనక ఉన్న అల్ ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెను కూడా పాక్ ఆశ్రయం ఇచ్చిందని ప్రియాంక గుర్తుచేశారు. అతడికి పాకిస్థాన్ ఆశ్రయం కల్పించటం, నిధులు సమకూర్చడం, ఉగ్రవాదులకు శిక్షణనివ్వడం, ఉగ్రచర్యలను ప్రోత్సహించడం వంటి విషయాల గురించి ఓ డాక్యుమెంటరీ కూడా ఉందని.. దానిని అందరూ తప్పక చూడాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎన్నోఏళ్లుగా భారత్ పోరాడుతోందని ప్రియాంక అన్నారు. ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకి తప్ప ద్వేషం, ఉగ్రవాదానికి చోటు లేదని భారత్ విశ్వసిస్తోందని పేర్కొన్నారు. బ్రిటన్ చట్టసభల ప్రతినిధులకు పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తర్వాత పరిణామాల గురించి ప్రియాంక వివరించారు.

పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్ రూపంలో విరుచుకు పడి పీఓకే, పాక్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాయి. తర్వాత పాక్‌ రెచ్చగొట్టే చర్యలను మన బలగాలు సమర్థమంతంగా తిప్పికొట్టాయి. ఈనేపథ్యంలోనే కేంద్రం పాక్‌పై దౌత్యయుద్ధాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా భారత ప్రతినిధి బృందాలను విదేశాలకు పంపి ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాక్ చర్యలను ఆయా దేశాల్లో ఎండగడుతోంది.

# యువతి వేధింపులు.. యువకుడి ఆత్మహత్య

సిమ్లా: శారీరక సుఖం కోసం యువతి వేధింపులు భరించలేక ఇంజనీరింగ్ విద్యార్థి ప్రాణాలు తీసుకున్నాడు.ఈ సంఘటన హిమాచల్‌ప్రదేశ్‌లోని సురేంద్రనగర్‌లో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు, మృతుడి తల్లి తెలిపిన వివరాల మేరకు.. 20 ఏళ్ల ఓ యువకుడు హిమాచల్ ప్రదేశ్‌లోని సురేంద్ర నగర్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాడు. అదే కాలేజీలో చదువుతున్న ఓ అమ్మాయి అతడిపై కన్నేసింది. శారీరకంగా కలవాలంటూ అతడిపై ఒత్తిడి తీసుకురాసాగింది. రోజు రోజుకు ఆమె వేధింపులు పెరగటంతో అతడు తట్టుకోలేకపోయాడు. ఈ విషయాన్ని తల్లికి చెప్పుకుని ఏడ్చాడు. గత శుక్రవారం రాత్రి హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. చనిపోయే ముందు ఓ సూసైడ్ నోట్ రాశాడు. తన చావుకు ఆ అమ్మాయే కారణం అని అందులో రాశాడు.

శనివారం ఉదయం గది తలుపులు తెరిచి చూడగా.. అతడు విగతజీవిగా కనిపించాడు. కాలేజ్ యజమాన్యం పోలీసులకు ఈ సమాచారం అందించింది. సమాచారం అందుకున్న వెంటనే వారు అక్కడికి చేరుకున్నారు. యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పంపారు. సంఘటనా స్థలం నుంచి సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. యువకుడి చావుకు కారణం అని భావిస్తున్న అమ్మాయిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నా వర్శిటీ విద్యార్థినిపై అత్యాచారం కేసు..

## నిందితుడికి 30 ఏళ్ల జైలు



చెన్నై: తమిళనాడులోని అన్నా యూనివర్సిటీ విద్యార్థినిపై అత్యాచారం కేసులో చెన్నై కోర్టు సోమవారంనాడు సంచలన తీర్పు ఇచ్చింది. కేసులో నిందుతుడైన జ్ఞానశేఖరన్‌ను దోషిగా ప్రకటించిన కోర్టు తాజాగా అతనికి జీవిత ఖైదు విధించారు. కనీసం 30 సంవత్సరాల లైనా జైలు శిక్ష అనుభవించాల్సిందేనని కోర్టు తీర్పు ఇచ్చింది. నేర తీవ్రతను ప్రస్తావిస్తూ జడ్జి ఎం.రాజలక్ష్మి ఈ తీర్పును ప్రకటించారు. ఘటన జరిగిన ఐదు నెలల్లోనే ఈ కేసులో తీర్పు వెలువడటం విశేషం. భారతీయ న్యాయ సంహితలో పలు సెక్షన్లు, ఇన్ఫర్మేషన్ యాక్ట్, తమిళనాడు ప్రొహిబిషన్ ఆఫ్ హెరాస్‌మెంట్ ఆఫ్ ఉమెన్ యాక్ట్ కింద జ్ఞానశేఖరన్‌పై మోపిన అభియోగాలు నిరూపణ కావడంతో అతన్ని దోషిగా ప్రకటిస్తూ కోర్టు గత వారం తీర్పు ఇచ్చింది. దీంతో అతన్ని అరెస్టు చేసి సెంట్రల్ జైలుకు తరలించారు. సోమవారంనాడు కోర్టు తీర్పు నేపథ్యంలో అతన్ని జైలు నుంచి కోర్టు ముందు హాజరుపరిచారు.

అన్నా వర్సిటీ వద్ద బిర్యానీ అమ్ముకునే జ్ఞానశేఖరన్ గత ఏడాది డిసెంబర్ 23వ తేదీ రాత్రి క్యాంపస్‌లోకి చొచ్చుకొచ్చి అక్కడ కూర్చుని ఉన్న బాధిత విద్యార్థినిని బెదిరించి పొదల్లోకి తీసుకువెళ్లి అత్యాచారం చేశాడు. కాగా, ఈ ఘటనతో విద్యార్థిలోకం భగ్గుమంది. రాజకీయ విమర్శలు, ఆందోళనల నేపథ్యంలో కేసును సిట్‌కు అప్పగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. నిందితుడు డీఎంకేతో సంబంధాలున్నందున కేసు జాప్యం చేస్తున్నారంటూ విపక్ష నేతలు విమర్శలకు సైతం దిగారు. ఈ క్రమంలో నిందితుడిపై ఫిర్యాదు నమోదైన 24 గంటల్లోనే పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. బలమైన సాక్ష్యాలు కూడా సంపాదించడంతో 5 నెలల్లోనే కేసు విచారణ పూర్తయి నిందితుడిని దోషిగా కోర్టు ప్రకటించింది.

# బద్ధలైన మౌంట్ ఎట్నా!

- అగ్నిపర్వతం నుంచి ప్రమాదకర వాయువులు
- పరుగులు పెట్టిన పర్యాటకులు

ఇటలీలోని సిసిలీ తూర్పు తీరంలోని మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం ఒక్కసారిగా బద్ధలైంది. దీంతో భారీగా బూడిద ఎగసి పడుతోంది. అగ్నిపర్వతం బద్దలవ్వ డంతో పర్యాటకులు భయంతో పరుగు లు పెట్టారు. పర్యాటకులను, సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు అధికారులు పేర్కొన్నారు. ప్రమాదకరమైన వాయువులు విడుదల అవుతుండడంతో ప్రజలంతా మాస్కులు ధరించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యంత చురుకైన అగ్నిపర్వతాలలో మౌంట్ ఎట్నా ఒకటని ఇటలీ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ జియోఫిజిక్స్ అండ్ వోల్కనాలజీ వెల్లడించింది. గత ఐదేళ్లుగా ఇది చురుకుగా ఉన్నట్టు పేర్కొంది. కొన్ని గంటలుగా అగ్నిపర్వతం నుంచి బూడిద ఎగసిపడుతూనే ఉందని.. ఇలాగే కొనసాగితే మరిన్ని విస్ఫోటనాలు సంభవించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.





## గాజా పౌరులను హత్య చేసింది హమాసే: ఇజ్రాయెల్

రఫాలోని 'గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్' కేంద్రం వద్ద జరిగిన కాల్పుల ఘటనకు ఐడీఎఫ్ దళాలే కారణమన్న ఆరోపణలను ఇజ్రాయెల్ తిరస్కరించింది. ఈ ఘటన వెనక హమాస్ ఉందని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. దీనికి సంబంధించి ఓ డ్రోన్ వీడియో కూడా విడుదల చేసింది. "ఆహారం తీసుకోవడానికి వెళుతున్న ప్రజలపై ఓ గన్మెన్ కాల్పులు జరుపుతున్నట్టు డ్రోన్ చిత్రీకరించిన దృశ్యాల్లో ఉన్నాయి. అక్కడి ప్రజలు ఆహారం తీసుకోకుండా అడ్డుకోవడానికి హమాస్ తన చేతిలో ఉన్న శక్తినంతా ప్రయోగించింది" అని ఐడీఎఫ్ ట్విటర్లో ఆరోపించింది.

ఈ దాడిలో 31మంది ప్రాణాలు కోల్పోయారు. దీనికి హమాస్, ఇజ్రాయెల్ పరస్పరం నిందించుకొంటు న్నాయి. మృతులను తల, ఛాతిపై కాల్చి చంపినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ ఘటన జరిగిన ప్రదేశం ఇజ్రాయెల్ నియంత్రణలోనే ఉందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఆహారం కోసం, అత్యవసర సరకుల కోసం వచ్చిన పాలస్తీనియన్లపై ఆదివారం ఉదయం కాల్పులు జరిగాయి. ఈ దాడిలో 31మంది మృతి చెందారు. 150మందికి పైగా గాయపడ్డారు. ఇజ్రాయెల్ మద్దతు ఉన్న గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జీహెచ్ఎఫ్) పంపిణీ కేంద్రం దగ్గర ఈ దాడి జరిగిందని గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. వేల సంఖ్యలో వస్తున్న జనంపై కిలోమీటరు దూరం నుంచి అన్నివైపుల నుంచి కాల్పులు జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. సైన్యం కాల్పులు జరిపిందన్న విషయంపై తమకు ఎలాంటి సమాచారం లేదని ఐడీఎఫ్ తెలిపింది. ఎలాంటి ఆటంకాలు లేకుండా సాయం పంపిణీ జరిగిందని జీహెచ్ఎఫ్ పేర్కొంది.

# నోటీసులకు యూఎస్ నో రెస్పాన్స్

## రాయితీలకు కోత విధించే యోచనలో భారత్

అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువుల పై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్టు ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. కాగా ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరిం చింది. బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై న్యూఢిల్లీతో ఎటువంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. దీంతో దామాషా ప్రకారం అమెరికా దిగుమతులకు



ఇస్తున్న రాయితీలను తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. భారత్‌నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50శాతానికి పెంచుతున్నట్టు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దీంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుబడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూదిల్లీ- వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈడీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం అగ్రరాజ్యం అనుసరిస్తున్న చర్యలతో ఆ రాయితీలకు కోతలు విధించే అవకాశం ఉంది.

# ట్రంప్ ఆరోపణలు నిరాధారం: చైనా

జెనీవా వాణిజ్య చర్చల్లో అవగాహనకు వచ్చిన ఏకాభిప్రాయాన్ని బీజింగ్ ఉల్లంఘించిందంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను చైనా తోసిపుచ్చింది. అవి పూర్తిగా నిరాధార ఆరోపణలుగా అభివర్ణించింది. అంతేకాదు.. తమ దేశ ప్రయోజనాలను కాపాడుకొనేందుకు శక్తిమంతమైన చర్యలు తీసుకొంటామని తేల్చిచెప్పింది. ఈమేరకు ట్రంప్ వ్యాఖ్యలపై చైనా వాణిజ్య శాఖ స్పందించింది. జెనీవాలో జరిగిన ఒప్పందాన్ని తాము పూర్తిస్థాయిలో అమలుచేసినట్లు చైనా పేర్కొంది. ఈక్రమంలో అమెరికా మాత్రం బీజింగ్‌పై వివక్షపూరిత చర్యలు తీసుకొన్నట్టు ఆరోపించింది. వీటిల్లో కృత్రిమ మేధకు సంబంధించిన చిప్స్ నియంత్రణ, చిప్ డిజైన్ సాఫ్ట్వేర్లు తమకు విక్రయించకుండా అడ్డంకులు, తమ దేశ




విద్యార్థుల వీసాల రద్దు వంటివి ఉన్నాయని వెల్లడించింది. "అమెరికా ఉద్దేశపూర్వకంగానే ద్వైపాక్షిక వాణిజ్యంలో మళ్లీ మళ్లీ ఆర్థిక, వాణిజ్య ఘర్షణల, అస్థిరతను రేపుతోంది" అని చైనా వాణిజ్యశాఖ మండిపడింది. దీనికి ప్రతిగా ఏం చర్యలు తీసుకొంటుందో మాత్రం వెల్లడించలేదు.

మే మధ్య వారంలో బీజింగ్-వాషింగ్టన మధ్య జెనీవా వేదికగా ఓ ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం 90 రోజులపాటు మూడంకెల టారిఫ్ అమలును నిలిపివేయాల్సి ఉంది. దీనికి ప్రతిగా చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాలు, సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్ పరిశ్రమకు అవసరమైన ముడిసరకును నిరాటంకంగా సరఫరా చేయాల్సి ఉంటుంది. శుక్రవారం ట్రంప్ మాట్లాడుతూ చైనా ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించిందంటూ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అదేరోజు ఆయన స్టీల్, అల్యూమినియం దిగుమతిపై టారిఫ్‌ను రెట్టింపు చేసి 50శాతానికి చేర్చారు. ప్రపంచంలో అత్యధికంగా స్టీల్ ఎగుమతి చేసే దేశం చైనానే.

# అది.. భలే డ్రోన్ దాడి: జెలెన్ స్కీ

రష్యా భూభాగంలోకి చొచ్చుకెళ్లి నిర్వహించిన డ్రోన్ దాడిని ఉక్రెయిన్ అధ్యక్షుడు కొనియాడారు. ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ.. తమ సాయుధ దళాలు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించాయన్నారు. రష్యాకు చెందిన 40 విమానాలను ధ్వంసం చేసిన ఈ దాడికి స్పైడర్ వెబ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఈమేరకు ఎక్స్‌లో ఆయన వరుసగా పోస్టులు చేశారు. "ఇప్పుడే మా స్పెషల్ ఫోర్స్ అధిపతి వాసిల్ మలియుక్ అద్భుతమైన ఆపరేషన్ గురించి వెల్లడించారు. ఇది పూర్తిగా శత్రు భూభాగంలో లక్ష్యాలపై జరిగింది. ఉక్రెయిన్‌పై దాడులకు వాడుతున్న ఆయుధాలను ఎంపిక చేసి మరీ ధ్వంసం చేశాం. రష్యాకు ఇది చాలా తీవ్రమైన నష్టం. ఆ దేశానికి ఇలా జరగాల్సిందే" అని పేర్కొన్నారు.



ఈసందర్భంగా ఉక్రెయికు చెందిన సెక్యూరిటీ సర్వీసెస్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ల మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో శాంతిచర్చలు జరగనున్న వేళ ఈ దాడులు చోటుచేసుకోవడం గమనార్హం. దాడుల కోసం ఉక్రెయిన్ డ్రోన్లను కంటెయినర్లలో రష్యాలోకి తరలించింది. అందుకే రష్యా భూభాగంలో 4,000 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకొని వెళ్లి మరీ దాడులు చేయగలిగింది. మధ్యాహ్న సమయంలో ఇర్కుట ప్రాంతంలోని పలు వైమానిక స్థావరాలపై దాడులు చేయడంతో 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి. దీంతోపాటు ర్యాజన్, ముర్మన్స్క ప్రాంతాల్లోనూ ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని రష్యన్ అధికారులు తెలిపారు.


# ఐపీఎల్‌కు ఫైనల్‌కు వాన గండం?

- నేడు బెంగళూరు, పంజాబ్ మధ్య టైటిల్ పోరు
- ఎవరు గెలిచినా కొత్త చరిత్రే

ఐపీఎల్ -2025 విజేత ఏవరో తేలే రోజు వచ్చేసింది. జూన్ 3న అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే ఫైనల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడనున్నాయి. ఈ రెండు జట్లు ఇప్పటివరకు టైటిల్స్ గెలవలేదు. కాబట్టి.. ఈ సారి కొత్త చాంపియన్‌ను చూడబోతున్నాం. ఇదిలా ఉంటే.. ఈ కీలక మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించే అవకాశముందని అహ్మదాబాద్ వాతావరణ శాఖ చెబుతోంది. మంగళవారం రోజంతా ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉంది. అహ్మదాబాద్, సమీప ప్రాంతాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే చాన్సుంది.. ఉష్ణోగ్రత దాదాపు 37 డిగ్రీలు ఉండొచ్చు అని అహ్మదాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ అరుణ్ కుమార్ దాసనే పేర్కొన్నారు.

## రిజర్వ్ డే ఉందా?

వాస్తవానికి ఈ సారి ఫైనల్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహించాల్సింది. అయితే, వర్షాకాలం



ప్రారంభమవడంతో కోల్‌కతాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చారు. అయితే, ఇక్కడ కూడా వరుణుడి గండం తప్పట్లేదు. పంజాబ్, ముంబయి మధ్య క్వాలిఫయర్-2 వర్షం కారణంగా దాదాపు రెండు గంటలు అలస్యంగా ప్రారంభమైంది. ఫైనల్ మ్యాచ్ కూడా వర్షం ఆటంకం కలిగించే అవకాశం ఉండటంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ మంగళవారం భారీ వర్షం కురిసి ఆట సాధ్యం కాకపోతే మరుసటి రోజు (జూన్ 4న) మ్యాచ్‌ను నిర్వహిస్తారు. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా వర్షం వల్ల మ్యాచ్ జరగకపోతే లీగ్ స్టేజ్‌లో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టును ఛాంపియన్‌గా ప్రకటిస్తారు.

## గతంలోనూ..

2023 సీజన్‌లో కూడా ఫైనల్‌కు అహ్మదాబాద్ అతిథ్యమిచ్చింది. అప్పుడు గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఫైనల్ ఆడాయి. ఈ మ్యాచ్‌కు వరుణుడు తీవ్ర ఆటంకం కలిగించాడు. షెడ్యూల్ ప్రకారం మే 28న మ్యాచ్ జరగాల్సింది. కానీ, భారీ వర్షం కురవడంతో ఒక్క బంతి పడకుండా ఆటను రద్దు చేశారు. దీంతో మ్యాచ్ రిజర్వ్ డేకు వెళ్లింది. అప్పుడు కూడా పలుమార్లు ఆటకు వర్షం అంతరాయం కలిగించింది. తొలుత గుజరాత్ 214/4 స్కోరు చేసింది. తర్వాత భారీ వర్షం కురవడం వల్ల చెన్నై ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించి, డక్‌వర్త్ లూయిస్ 171 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో టార్గెట్‌ను సీఎస్కే 5 వికెట్లు కోల్పోయి చివరి బంతికి ఛేదించి ఐదోసారి చాంపియన్‌గా అవతరించింది. అయితే, ఈ సారి వరుణుడు కరుణించాలని, మ్యాచ్ రిజర్వ్‌డే వరకు వెళ్లకూడదని అభిమానులు కోరుకుంటున్నారు.



### క్రికెట్‌కు సౌతాఫ్రికా స్టార్ బ్యాటర్

# క్లాసెన్ రిటైర్‌మెంట్

సౌతాఫ్రికా స్టార్‌బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించాడు. మొత్తం మూడు ఫార్మాట్లకు ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించాడు. క్లాసెన్ వయసు ప్రస్తుతం 33 ఏళ్ల 307 రోజులు మాత్రమే. సౌతాఫ్రికాకు ఆడటం తనకు దక్కిన గొప్ప గౌరవమని పేర్కొన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన సహచరులతోపాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పడంతో ఇకపై కుటుంబంతో మరింతఎక్కువ సమయం గడుపుతానని పేర్కొన్నాడు.క్లాసెన్ సౌతాఫ్రికా తరపున నాలుగు టెస్టులు ఆడి 104 పరుగులు, 60వన్డేల్లో 2141 రన్స్, 58 టీ20లు ఆడి 1000 పరుగులు చేశాడు. క్లాసెన్ ఇటీవల ఐపీఎల్ 2025లో సన్రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడాడు. తాజా సీజన్‌లో కూడా సత్తా చాటాడు.

## శ్రేయస్‌తో కలిసి ప్రీతిజింటా సంబరాలు

ఐపీఎల్ 2025, క్వాలిఫయర్ 2లో భాగంగా ఆదివారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించడంతో ఆ ఫ్రాంచైజీ యజమాని ప్రీతి జింటా ఉద్వేగానికి గురయ్యారు.పంజాబ్ కింగ్స్‌కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో కలసి మైదానంలో సంబరాలు చేసుకున్నారు. ప్రీతి జింటా మొదట పంజాబ్ కింగ్స్ మద్దతుదారులతో కలిసి డగవుట్‌లో హర్షధ్వానాలు చేశారు. ఆ తర్వాత ఆమె మైదానంలోకి వచ్చి పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, కోచ్ రికీ పాంటింగ్‌ను ఆలింగనం చేసుకున్నారు. నేహాల్ వదేరాను కూడా ఆమె అభినందించారు. కీలకమైన ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మ్యాచ్ విన్నింగ్ఇన్నింగ్స్ ఆడాడు.5ఫోర్లు 8సిక్స్ సాయంతో 41 బంతుల్లో 87పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.అలాగే 4ఫోర్లు, 2సిక్స్‌తో నేహాల్ వదేరా 29బంతుల్లో 48పరుగులు చేశాడు.



# ఐపీఎల్‌లో కెప్టెన్‌గా శ్రేయస్ అరుదైన ఘనత

### - మూడు వేరువేరు జట్లను ఫైనల్స్‌కు చేర్చిన సారథి

ఐపీఎల్‌లో మూడు వేరువేరు జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించి, వాటిని ఫైనల్‌కు తీసుకెళ్లిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ చరిత్ర సృష్టించాడు. ఇటు ఆటగాడిగా, అటు కెప్టెన్‌గా శ్రేయస్ అద్భుత ప్రతిభతో దాదాపు పదకొండేళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్ జట్టు ఐపీఎల్ ఫైనల్లో అడుగుపెట్టింది. తాజా ఐపీఎల్ రెండో క్వాలిపయర్ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌ను పంజాబ్ కింగ్స్ చిత్తు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సూపర్ ఇన్నింగ్స్‌తో అజేయంగా నిలిచి తన జట్టును గెలిపించాడు. ఈ క్రమంలో ఐపీఎల్ చరిత్రలోనే ఓ అరుదైన ఘనతను శ్రేయస్ తన ఖాతాలో వేసుకున్నాడు. మూడు వేర్వేరు జట్లకు ప్రాతనిధ్యం వహించి ఫైనల్‌కు తీసుకెళ్లిన ఏకైక సారథిగా నిలిచాడు. కెప్టెన్‌గా 2020 సీజన్లో ఢిల్లీ, 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లాడు. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ ను ఫైనల్‌కు చేర్చాడు. శ్రేయస్‌ను మెగా వేలంలో రూ.26.75 కోట్లకు పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

కాగా రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో ముంబయిపై విజయం అనంతరం శ్రేయస్ మాట్లాడుతూ ఇలాంటి భారీ మ్యాచులంటే నాకు చాలా ఇష్టం...నా సహచరులకు ఒకటే మాట చెబుతా.. ఇలాంటప్పుడు ఒత్తిడికి లోనుకాకుండా కృషి చేస్తే ఫలితం అదే వస్తుంది.. ఈ మ్యాచ్ ఫలితం అందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. 200 లక్ష్య ఛేదనలో ప్రతి ఒక్కరూ అలర్ట్‌గా ఉండాలి.. తొలి బంతి నుంచే విజయం సాధించేందుకు ప్రయత్నించాలి.. మేం అదే చేశాం.. తొలుత నేను క్రీజ్లో కుదురుకునేందుకు కాస్త సమయం తీసుకున్నా.. ఆ సమయంలో ఇతర బ్యాటర్లు ముందుకొచ్చి పరుగులు రాబట్టారు.. మేం తొలి క్వాలిఫయర్ ఓడిపోయినప్పుడు నిరుత్సాహానికి గురైనప్పటికీ, అదంతా అక్కడితోనే మరిచిపోయాం. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే మా జట్టు ఏంటనేది నిర్వచించలేమని శ్రేయస్ వెల్లడించాడు.



## ముంబయికి పెద్ద షాక్..

ముంబయి ఇండియన్స్ కు ఇది భారీ షాక్. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 200ం టార్గెట్‌ను కాపాడుకోలేకపోవడం ఇదే తొలిసారి. ఈసారి కూడా 204 పరుగుల లక్ష్యాన్ని పంజాబ్ ఎదుట ఉంచింది. అయితే, పంజాబ్ బ్యాటర్లు శ్రేయస్‌తోపాటు నేహాల్ వదేరా కీలక ఇన్నింగ్స్‌లతో ముంబయికి ఓటమి తప్పలేదు. ఇప్పటి వరకు 19 మ్యాచుల్లో తొలుత బ్యాటింగ్లో 200 పైచిలుకు స్కోరు చేసిన ముంబయి.. 18 మ్యాచుల్లో గెలిచింది. ఇప్పుడీ ఓటమితో ఆ రికార్డు చెరిగిపోయింది.

ఇక అహ్మదాబాద్ కూడా ముంబయికి కలిసిరాలేదు. వరుసగా ఆరో ఓటమి నమోదు చేసింది. చివరిసారిగా 2014లో రాజస్థాన్‌పై మాత్రమే ముంబయి గెలిచింది.

ఐపీఎల్ ప్లేఆఫ్స్/నాకౌట్ స్టేజ్లో 204 పరుగుల లక్ష్య ఛేదనే అత్యధికం. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్లో 200- స్కోరును ఛేదించడం ఇది ఎనిమిదోసారి. ఇక ముంబయిపై ఏ జట్టు కూడా 200 పైచిలుకు టార్గెట్ ను ఛేదించలేదు. ఇప్పుడు ఆ రికార్డును పంజాబ్ బద్దలు కొట్టింది.

# వన్‌డేలకు మ్యాక్స్‌వెల్ గుడ్‌బై

ఆస్ట్రేలియన్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ వన్డే క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. గత కొన్నేళ్లుగా మ్యాక్స్‌వెల్ తరచూ గాయాలపాలవుతున్నాడు. 2027లో వన్డే వరల్డ్ కప్ నేపథ్యంలో యువకులకు అవకాశం ఇవ్వడం కోసం తాను తప్పుకుంటున్నట్లు మ్యాక్స్‌వెల్ తెలిపాడు. ఇక తన దృష్టి టీ20 ఫార్మాట్ మీద నిలపనున్నట్లు వెల్లడించాడు. 2026లో జరగనున్న టీ20 వరల్డ్‌కప్‌లో ఆడాలనుకుంటున్నట్లు వివరించాడు. నేను సెలక్టర్లతో మాట్లాడాను. 2027 వన్డే వరల్డ్ కప్ ఆడట్లేదని వారికి వివరించా. నా స్థానంలో వేరొకరికి అవకాశం ఇవ్వడానికి ఇదే సరైన సందర్భం అని చెప్పా. అప్పుడే వారికి నిలదొక్కుకోవడానికి సమయం దొరుకుతుంది. నాలో ఆట మిగిలి ఉన్నంతవరకు నేను తప్పుకోబోనని గతంలో చెప్పాను.కానీ నా స్వార్థం కోసం కేవలం ఒకటి, రెండు సిరీస్‌లు మాత్రమే



ఆడలేను. రానున్న వన్డే వరల్డ్ కప్ కోసం జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అందుకే ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకుంటున్నానని మ్యాక్స్‌వెల్ వివరించాడు.

36 ఏళ్ల ఈ ఆసీస్ ఆటగాడు ఇప్పటివరకు 149వన్డే మ్యాచ్‌లు ఆడాడు. 33.81యావ రేజ్, 126.70స్ట్రయిక్ రేట్‌తో 3,990 పరుగులు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలున్నాయి. గ్లెన్ మాక్స్‌వెల్ 2012లో ఆస్ట్రేలియా జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. 13 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో జట్టుకు అద్భుత విజయాలు అందించాడు. ముఖ్యంగా వన్డే వరల్డ్ కప్-2023లో ఆఫ్ఘానిస్థాన్ మీద అతడు ఆడిన ఇన్నింగ్స్ అయితే క్రికెట్ లవర్స్‌కు ఎప్పటికీ గుర్తుండిపోతుందని చెప్పొచ్చు. ఆ మ్యాచ్‌లో గాయంతో బాధపడుతూనే ఒంటికాలు మీద నిలబడి సిక్సుల వర్షం కురిపించాడు. వన్డేల్లో అత్యధిక స్కోరు 201 నాటౌట్ ఈ మ్యాచ్‌లోనే సాధించాడు. అతడి కెరీర్‌లో ఇది హైలైట్ ఇన్నింగ్స్ అనే చెప్పాలి. మొత్తంగా 149 వన్డేల్లో 3990 పరుగులు చేశాడీ స్టార్ ఆల్‌రౌండర్. ఇందులో 4 సెంచరీలు, 23హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే అతడు బౌలింగ్‌లోనూ 77 వికెట్లు తీసుకున్నాడు. మొత్తంగా 91 క్యాచ్లు పట్టాడు.

# ఎంత నెగెటివ్ చేస్తారో చేసుకోండి..



‘కుబేర’తో బాక్సాఫీసు వద్ద సందడి చేసేందుకు సిద్ధమయ్యారు నటుడు ధనుష్. ఆయన, నాగార్జున కలిసి నటించిన చిత్రం ‘కుబేర’. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని శేఖర్ కమ్ముల తెరకెక్కించారు. రష్మిక కథానాయికగా నటించారు. ఇది జూన్ 20న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా తాజాగా చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంటు నిర్వహించారు. ఇందులో ధనుష్ పవర్ఫుల్ స్పీచ్‌తో అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. “నేనెప్పుడు నా బెస్ట్ ఇవ్వడానికే ప్రయత్నం చేస్తుంటాను. నాపై, నా సినిమాలపై ఎంత నెగెటివ్ ప్రచారం చేస్తారో చేసుకోండి. నా సినిమాల విడుదలకు ముందు నెలకు రెండుసార్లు ఏదోఒక విషయంలో కుట్రలు చేస్తూనే ఉంటారు. అయినా మీరేం చేయలేరు. ఎందుకంటే నా అభిమానులు ఎప్పుడూ నాతో ఉన్నారు. ఇలాంటి సర్కస్‌లు మానుకోండి. ఇక్కడ ఉన్నవారంతా నా అభిమానులు మాత్రమే కాదు.. వీరంతా 23 ఏళ్లుగా నా వెంటే ఉంటున్నారు. మీరెంత నెగెటివిటీ ప్రచారం చేసినా వీరంతా ఎప్పటికీ నాతోనే ఉంటారు” అని ధనుష్ పవర్ఫుల్ స్పీచ్‌తో అదరగొట్టారు. ఇక అభిమానులను ఉద్దేశిస్తూ సంతోషం ఎప్పుడూ మనలోనే ఉంటుందని దాన్ని బయట వెతుక్కోవద్దని సూచించారు. “ఆనందంగా జీవించాలని మనం బలంగా కోరుకోవాలి. అది మనలోనే.. మనతోనే ఉంటుంది. నా వరకూ నేను మంచి భోజనం చేసి సంతోషిస్తాను. అదే నాకు ఆనందం. మన సంతోషానికి మించింది ఏమీ ఉండదు” అని తెలిపారు.

ఇక ఇదే ఈవెంట్‌లో దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ నటనపై ప్రశంసలు కురిపించారు. ‘కుబేర’లో ఈ పాత్ర ధనుష్ కాకుండా మరెవ్వరూ చేయలేరన్నారు. అద్భుతంగా నటించారని.. నేషనల్ అవార్డు కచ్చితంగా వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అలాగే ధనుష్ దర్శకత్వంలో నటించాలనుందని నాగార్జున అన్నారు. అతను గొప్ప నటుడని ప్రశంసించారు. ఇంత గొప్ప చిత్రంలో భాగమైనందుకు ఎంతో గర్వంగా ఉందని రష్మిక తెలిపారు. ఈ కథ తనకెంతో నచ్చిందన్నారు.

## బ్లో అప్



ఎస్తేర్ అనిల్

# కన్నడ కోసం ప్రాణమిస్తా..

ఇటీవల జరిగిన ‘థగ్ లైఫ్’ ఈవెంట్‌లో కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. అయితే అదే ఈవెంట్‌లో కమల్ హాసన్ కన్నడ భాష గురించి మాట్లాడే సమయంలో ఆ వ్యాఖ్యలకు శివరాజ్ కుమార్ చప్పట్లు కొట్టారంటూ కొన్ని కథనాలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను ఆ సమయంలో చప్పట్లు కొట్టలేదని స్పష్టం చేశారు.

తమిళంనుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ కామెంట్ చేసినప్పుడు శివరాజ్ చప్పట్లు కొడుతున్నట్టు చూపించారు. దీంతో ఆయన ఆ కామెంట్స్‌ను ప్రోత్సహిస్తున్నారని కొందరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని గురించి తాజాగా శివరాజ్ మాట్లాడుతూ.. “అన్ని భాషలు ముఖ్యమైనవే. కానీ, నా మాతృభాష కన్నడకే ప్రాధాన్యం ఇస్తాను. దాంట్లో ఎలాంటి సందేహం లేదు. నేను ఇంతకుముందు కూడా ఇదే చెప్పాను.



కన్నడ కోసం నా ప్రాణమైనా ఇస్తాను. కానీ, నేను ఈ విషయం గురించి చెప్పకూడదు (కమల్ హాసన్ క్షమాపణలు చెప్పాలి అని). ఎందుకంటే ఆయన చాలా సీనియర్ నటుడు. నేను ఆయనకు వీరాభిమానిని. ఇక ఆ ఈవెంట్లో ఏం జరిగిందో నాకు అర్థం కాలేదు. ఆ వ్యాఖ్యల సమయంలో చప్పట్లు కొడుతున్నట్లు చూపించారు. నేను అప్పుడు క్లాప్స్ కొట్టలేదు. వేరే స్పీచ్ సమయంలో కొట్టాను. అది ఎడిటింగ్‌లో అలా వచ్చింది” అని చెప్పారు. భారీ స్థాయిలో రూపొందిన ‘థగ్ లైఫ్’ జూన్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో కర్ణాటకలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. అందులో తాను చేసిన కామెంట్స్‌పై కమల్ హాసన్ ఇప్పటికే వివరణ ఇచ్చారు. ప్రేమతోనే చేశానన్నారు. ప్రేమ ఎన్నడూ క్షమాపణ చెప్పదన్నారు. భాష చరిత్ర గురించి ఎంతోమంది చరిత్రకారులు తనకు చెప్పారని, తన వ్యాఖ్యల్లో మరో ఉద్దేశం లేదన్నారు. అయితే, భాష గురించి మాట్లాడే అర్హత రాజకీయ నాయకులకు లేదని, ఇది తనకు కూడా వర్తిస్తుందన్నారు. ఈనేపథ్యంలో కర్ణాటకలో ఈ సినిమా రిలీజ్ ప్రశ్నార్థకంగా మారింది.


# అనుకోకుండా పుట్టిన ప్రేమ




బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్, గౌరీ స్ప్రాట్‌తో డేటింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి తన కొత్త ప్రేమ గురించి అమీర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ‘నేను గౌరీని కలవడానికి ముందు థెరపీ చేయించుకున్నాను. దాని తర్వాత, నన్ను నేను ప్రేమించుకోవడం మొదలు పెట్టాను. నా ఆరోగ్యంపై దృష్టిపెట్టాను. నా స్నేహితులు కూడా ప్రతి విషయంలోనూ మద్దతుగా నిలిచారు. నిజానికి నేను, గౌరీ అనుకోకుండా కలిశాం. తర్వాత స్నేహితులమయ్యాం’ అని అమీర్ చెప్పుకొచ్చారు. అమీర్ ఇంకా మాట్లాడుతూ.. ‘మా మధ్య మొదట్లో ఓన్లీ స్నేహం మాత్రమే ఉంది. కొన్నేళ్ల తర్వాత మా మధ్య ప్రేమ పుట్టింది. నాకు పిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారు. వారందరితో రోజంతా గడుపుతాను. భాగస్వామి అవసరం లేదని భావించేవాడిని. కానీ, ఇప్పుడు గౌరీతో ఉండాలని నాకు అనిపిస్తు ఉంటుంది. ఇప్పుడు మా మధ్య నిజమైన ప్రేమ ఉంది. మేం భార్యాభర్తలు కాకపోవచ్చు.. కానీ, ఎప్పటికీ కుటుంబంగానే ఉంటాం” అని అమీర్ ఖాన్ తెలిపారు. పైగా ఏడాదిన్నర నుంచి ఆమెతో డేటింగ్‌లో ఉన్నట్లు కూడా అమీర్ తెలిపాడు.

# ట్రైలరెప్పుడో అప్పుడు చెప్తా

పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ ‘హరి హర వీరమల్లు’. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది. రెండు భాగాలుగా చిత్రాన్ని రూపొందిస్తున్నారు. జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో నిర్మాత ప్రచారం జోష్ పెంచారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ఎప్పుడనే దాని గురించి మాట్లాడారు. “దీని ట్రైలర్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే రెండోభాగంలో సీజీ వర్క్ చాలా ఎక్కువగా ఉంది. దీంతో ఆలస్యమైంది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆ పనులు ఒక కొలిక్కి వచ్చిన తర్వాత ట్రైలర్‌ను విడుదల చేస్తాం. దీని విడుదల తేదీని కూడా ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకొనే ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు సమయం పడుతుంది’ అని ఏఎం రత్నం తెలిపారు. ఇక ఈ సినిమాను తెరకెక్కించడానికి ప్రధాన కారణం క్రిష్ అని నిర్మాత తెలిపారు. “క్రిష్ స్థానంలోకి మా అబ్బాయి (జ్యోతికృష్ణ) రావడం అనుకోకుండా జరిగింది. ఆయన ఈ ప్రాజెక్టుకు ఎంతో చేశారు. ఈ సినిమా లైన్ చెప్పింది క్రిష్. అది నాకు చాలా బాగా నచ్చింది. దీన్ని పవన్ కళ్యాణ్ చేస్తేనే బాగుంటుందని ఆయన చెప్పారు. ఆ తర్వాత కొవిడ్ వచ్చింది. దీంతో ఆలస్యమైంది. ఆయనకు వేరే సినిమాల కమిట్మెంట్లు ఉండడంతో దీన్ని జ్యోతికృష్ణకు అప్పగించారు” అని చెప్పారు.



# రెండో పెళ్లిపై మళ్లీ రూమర్లు



సమంత రెండో పెళ్లిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ గురించి తెలిసిందే. సమంత –నాగచైతన్య విడిపోయాక ప్రస్తుతం సమంత ఒంటరిగానే ఉంటుంది. అయితే, సమంత రెండో పెళ్లికి సిద్ధమవుతుందని, తన బాయ్‌ఫ్రెండ్ రాజ్ నిడుమోరుతో ఆమె పెళ్లి పీటలు ఎక్కబోతుందని కొన్ని రోజులుగా రూమర్స్ వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా సామ్, రాజ్‌తో పికిల్ బాల్ ఆడుతూ కనిపించడంతో ఈ డేటింగ్ రూమర్లకు మరింత బలం చేకూరింది. ప్రస్తుతం సామ్– రాజ్ పికిల్ బాల్ ఆడుతోన్న వీడియో నెట్టింట బాగా వైరలవుతోంది. ఈ వీడియోపై రాజ్ నిడిమోరు భార్య శ్యామలి కూడా ఒక పోస్ట్ పెట్టింది.. ‘అన్నింటినీ కాలమే నిర్ణయిస్తుంది.. కర్మ వాటిని సరిదిద్దుతుంది.. విశ్వం వినయాన్ని నేర్పిస్తుంది’ అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చింది. ఇప్పటికే వారిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్నారని బలంగా టాక్ నడుస్తోంది. మరి నిజంగానే సామ్ –రాజ్ పెళ్లి చేసుకోబోతున్నారా? ఈ ప్రశ్నకు సామ్ మాత్రమే క్లారిటీ ఇవ్వగలదు.